ANDHRA BHOOMI Phone: Editorial — 74003 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

ఉదయం * * Regd. A-309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111343

సంపుటి 6 ; సంచిక 88 ★ సికిందరాబాద్ 29-12-1965 బుధవారం ★ 6 పేజీలు : 7 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టు ద్వారా రు.	విడిగా రు.
సంవత్సరానికి	30.00	36.00
అర్ధ సంవత్సరానికి	16.00	20.00
మూడు నెలలకు	8.50	10.50
ఒక నెలకు	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాలమ్‌లో 99 అంగుళాల వరకు కాలం	అంగు. 1	4.00
కంట్రాక్టు 100 అంగు. 12 నెలలకు	—	3.00
కంపెనీ, పెంపర్లు, కొత్త వోటీసులు	—	6.00
కంపెనీ అత్యవసర్యాపాలు	—	4.00

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
'ఆంధ్రభూమి'
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

రాజస్థాన్ సరిహద్దు గ్రామాలలో పాక్ దుండగుల దోపిడీలు

వనపర్తిలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 28

వనపర్తిలో నిషేధాజ్ఞలకు విరుద్ధంగా పాలిటెక్నిక్ వద్ద గుమికూడిన 400 మంది విద్యార్థులను చెదరగొట్టడానికై పోలీసులు నేటి ఉదయం బాష్పవాయువును ప్రయోగించారు.

అక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన అధికార వార్త ప్రకారం విద్యార్థులు ఇనుపకమ్మీలు, కర్రలు చేతపట్టుకొని అల్లరిచర్యలకు సిద్ధపడ్డారని పోలీసులు హెచ్చరించినప్పటికీ ఫలితం లేకపోయిన, బాష్పవాయువును ప్రయోగించడం జరిగింది.

ఇదివరకు ప్రశాంతంగాఉన్న పరిస్థితి నిన్న మార్పు చెందినది.

పాలిటెక్నిక్‌పు నెలవు ప్రకటించి, పరీక్షలను వాయిదా వేయాలన్న విద్యార్థుల కోర్కెను ప్రిన్సిపాల్ నిరాకరించడం విద్యార్థులలో ఆగ్రహానికి దారి తీసింది. బస్సులపై వీధిదీపాలపై విద్యార్థులు రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. ఆ మీదట 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీచేశారు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సుమారు 400 మంది విద్యార్థులు నేటి ఉదయం పాలిటెక్నిక్ వద్ద గుమికూడారు. పోలీసులపై, కర్రలపై వారు రాళ్ళు రువ్వారనీ, పరిస్థితిని అదుపులో పెట్టడానికి బాష్పవాయువును ప్రయోగించి విద్యార్థులనుచెదరగొట్టారనీ ఆవార్తలో తెలియచేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ వనపర్తికి బయలుదేరారు.

రేషనింగ్ అమలుతేదీ వాయిదాపట్ల మక్దుం నిరసన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ డిసెంబర్ 28

జంట నగరాలలో చట్టబద్ధమైన రేషనింగు అమలుతేదీని మరలవాయిదా వేసినందుకు రాష్ట్రశాసన మండలి సభ్యుడు లేబర్ యూనియన్ నాయకుడు ప్రభుత్వాన్ని నిశితంగావిమర్శించారు

శాసన మండలి సభ్యుడు, కమ్యూనిస్టుపార్టీ సిటీకౌన్సిల్ కార్యదర్శి శ్రీ మక్దుం మొహియుద్దీన్ చేసిన ప్రకటనలో చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టడానికి ధాన్యం నిల్వలులేవనిఆహారమంత్రి చెప్పిన కారణాన్ని త్రోసివుచ్చారు.

బలూచి, వజీరిముఠాలను పంపి కల్లోలం సృష్టిస్తున్న పరిస్థితి

జైపూర్, డిసెంబర్ 28 (పి. టి. ఐ)

రాజస్థాన్ సరిహద్దు గ్రామాలలో దోపిడి, గృహదహనాలు జరిపి, గ్రామస్తుల అపహరణకుగాను బలూచీలు, వజీర్లు, మసూదీ తెగలవారిని పాకిస్తాన్ నియోగించినదని అధికారవర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

పాయుధులైన పాకిస్తానీ దుండగీళ్ళు గత పక్షం రోజులలో బార్మర్ జిల్లాలో నాలుగు దోపిడీలు జరిపి, ఒక వర్తకుని కాల్చి చంపారు. బికనీర్ జిల్లాలో గస్పెల్ గ్రామాన్ని ఈ నెల 15 వ తేదీ దోపిడీచేసి, అరుగురు భారతీయులను దుండగీళ్ళు అపహరించుకు పోయారు.

40 మంది సాయుధ పాకిస్తానీయులు బార్మర్ జిల్లా లోటాన్ కాలూకాకు చెందిన భోజారియా అనే గ్రామంపైగత 11 తేది రాత్రి దాడిచేసి గ్రామస్తులపై కాల్పులు జరిపారు. రెండు దుకాణాలను దోచుకొన్నారు. నలుగురు గ్రామస్తులను బంధించి వెంట తీసుకుపోయారు. తొమ్మిది ఒంటెలను, 500 మేకలను గొర్రెలను తోలుకుని వెళ్ళారు.

ఒక సరిహద్దు గ్రామంలో మన దేశస్థుడొకరి పాకిస్తానీయులు చిత్రవధ చేశారు.

డిసెంబర్ 9వ తేదీన బార్మర్ జిల్లాకు చెందిన జటూడా అనే మరో గ్రామాన్ని కూడా పాకిస్తానియులు దోచుకున్నారు.

బికనీర్, గంగానగర్, జైసల్మార్, బార్మర్, ఫోర్ట్ అబ్బాస్ మొదలైన సరిహద్దు ప్రాంతాలలో పాకిస్తానీ దళాల సమీకరణ జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయని కూడా అధికార వర్గాలవారు వెల్లడించారు.

నౌషేరా రంగంలో ఘర్షణ వల్ల ఏడుగురు పాక్ సైనికుల మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పిటిఐ)

జమ్మూ-కాశ్మీర్‌లో నౌషేరా రంగంలో గత ఆదివారంనాడు సుమారు 28 మంది పాకిస్తాన్ సైనికులు యుద్ధ విరమణ రేఖను అతిక్రమించి భారత భూభాగంలో ప్రవేశించిన పలితంగా సంభవించిన ఘర్షణలో ఏడుగురు పాకిస్తానీలు మరణించారు.

లాహోర్ రంగంలో మన్‌హియాలకు సైరుతిదిశలో పాకిస్తానీ దళాలు ఆదివారంనాడు ఇచ్చోగిల్ కాలువ దాటి తూర్పుగట్టుకు వచ్చాయి. పాకిస్తానీ దళాల యుద్ధవిరమణ ఉల్లంఘనపై సమితి పరిశీలకులకు ఇండియా ఫిర్యాదు చేసింది.

ఈ నెల 25-26వ తేదీలలో మెంధార్ నౌషేరా, సియాల్‌కోట్, లాహోర్ రంగాలలో మనస్థావరాలపై పాకిస్తానీ దళాలు కాల్పులు జరిపాయి.

వివిధరంగాలలో పాకిస్తానీలు కొత్త కందకాలుత్రవ్వడం, బంకర్లునిర్మించడం కొనసాగిస్తున్నారు.

అస్సామ్ సరిహద్దు ఘర్షణలో ఇద్దరు పాకిస్తానీల మృతి

న్యూఢిల్లి, డిసెంబర్ 28 (పి. టి. ఐ)

అస్సామ్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని కరీమ్‌గంజ్‌కు 7 మైళ్ళదూరంలో యీ నెల 26వ తేదీన భారతీ ప్రాంతంలోనికి చొచ్చుకువచ్చిన నలుగురు పాకిస్తానీలలోను ఇద్దరు భారత గస్తీ దళం కాల్పులకు గురియై మరణించినట్టు తెలుస్తున్నది.

ఈ నెల 25, 26 తేదీలలో పాకిస్తాన్ సైన్యాలు,పశ్చిమ బెంగాల్ లో తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని చెకాయ్‌పై కాల్పులు జరిపినట్టు తెలుస్తున్నది.

రాజస్థాన్ రంగంలో యీ నెల 23 తేదీన ఒక పాక్ విమానం మియార్జలార్ ప్రాంతంపై విహరించినది.

పాకిస్తాన్ దుండగులు యీ నెల 25వ తేదీన ఇచ్చోగిల్ కాలువ తూర్పు ఒడ్డునుండి మన స్థావరాలపై కాల్పులు జరిపారు.

చెన్నన్‌పాలా ప్రాంతంలో కూడా పాక్ దుండగులు ఇదే విధంగాకాల్పులు జరిపారు.

పూంఛ్, మెంధార్, గలూతి కవిధార్ ప్రాంతాలలో పాక్ దళాలు అకారణంగా కాల్పులు జరిపాయి.

కరీంగంజ్ సమీపంగా పాకిస్తానీల తరిమివేత

కరీంగంజ్‌కు పన్నెండు కిలోమీటర్ల దూరంలో గోవిందపూర్ ప్రాంతంలో భారత భూభాగంలోకి చొచ్చుకు రావడానికి పాకిస్తానీలు చేసిన యత్నాన్ని తిప్పికొట్టడం జరిగింది.

తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళ సైనికుల మద్దతుతో పాకిస్తాన్ గ్రామస్తులు సరిహద్దు దాటి భారత భూభాగంలో ప్రవేశించడానికి పెక్కు పర్యాయాలు చేసిన ప్రయత్నాలను భారత సరిహద్దు సైనికులు తిప్పికొట్టారు.

ఇది ఇలా ఉండగా గోవిందపూర్ రంగంలో పాకిస్తాన్ కాల్పులు మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాయి

ఇచ్చిన గ్రాంటునంతా ఉపయోగిస్తేనే మరోసారి మంజూరు

కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 28

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపల ప్రభుత్వం మంజూరుచేసిన 10 లక్షల రూపాయలు గ్రాంటును కార్పొరేషన్ వినియోగపరచని పక్షంలో, వచ్చే సంవత్సరం గ్రాంటును మంజూరుచేసే విషయంలో పునరాలోచన చేయవలసివస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు హెచ్చరిక చేసింది.

కార్పొరేషన్ ముఖ్యమైన విషయాలను పరిశీలించడం లేదని గోస్వామి విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 28

ముఖ్యవిషయాలపట్ల అనుసరించ వలసిన విధానాలనుగురించి ఒక గంటపేపు చర్చజరిపినతరువాత, జనరల్ తిమ్మయ్య మాజీకౌన్సిలర్ ఠాకూర్ ఓనోహల్ సింగ్ మృతికి సంతాపతీర్మానములు ఆమోదించి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం నేడు ఇక్కడ వాయిదా ఎజండాలోని కార్యక్రమాలు వేటిని పరిశీలించలేదు.

నెలరోజుక్రితం జరిగిన కార్పొరేషన్ సమావేశంలోకూడా రెండు పాలనభూతి తీర్మానాలు ఆమోదించి, ఎజండా కార్యక్రమం లేమీ పరిశీలించకుండా సభను వాయిదావేశారు.

నేడుజరిగిన కార్పొరేషన్ సమావేశంలో కాంగ్రెసు, ప్రతిపక్షసభ్యుల మధ్య తీవ్రవాగ్వాదాలు చెలరేగినాయి. బాలాపూర్‌మండి వాయిదాపడుతూ. అపరిష్కృతంగా ఉన్నవిషయాలు పరిష్కారంచేయాలని కాంగ్రెస్ సభ్యులతో సహా, సభ్యులు యావన్మంది అడిగారు.

ముఖ్య విషయాలలో ఏ ఒక్కదానిని కౌన్సిల్ పరిశీలించలేదని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి చెప్పిన అంశం నేడు జరిగిన చర్చలలో ప్రాధాన్యం వహించింది.ఈ విషయంలో ఆత్మపరిశీలన చేసుకోవడం అవసరమని ఆయన చెప్పారు. "సభ్యులు శ్రద్ధతో ఎజండాలోని వ్యవహారాలు పరిష్కరించి తమ సభ్యత్వానికి న్యాయం చేకూర్చాలి. అలాకాని పక్షంలో కార్పొరేషన్‌ను రద్దుచేయాలని ప్రభుత్వానికి సూచించాలని" ఆయన అన్నారు.

నేడు సమావేశం ప్రారంభంకాగానే పోపలిస్టు సభ్యుడు ఎజండాలోని కార్యక్రమాలను పరిశీలించే సమస్యనుగురించి ప్రస్తావించారు. అపరిష్కృతంగాఉన్న వ్యవహారాలు చాలా ఉన్నందువల్ల, వాటిని పరిష్కరించడానికి కౌన్సిల్ ప్రతిరోజు సమావేశం కావడానికి మేయర్ తేదీలను నిర్ణయించాలని ఆయన ప్రతిపాదించారు.

మజ్లిస్ సభ్యుడు శ్రీ అహమ్మద్ హుసేన్ ఈప్రతిపాదనను బలపరిశారు.

కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటుచేసే విషయంలో ఎట్టి నిర్ణీత సిద్ధాంతాలు అనుసరించడంలేదని శ్రీ గోస్వామి ఫిర్యాదు చేశారు. కౌన్సిల్ సమావేశాన్ని, ప్రతినెల కొన్ని నిర్ణీత తేదీలు

(మిగతా 6వ పేజీలో)



విజయవాడలో నూతనంగా నెలకొల్పిన నీటి సరఫరా యంత్రానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ గత శుక్రవారంనాడు ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం

యూనివర్సిటీ బిల్లుల వ్యవహారంలో ప్రధాని జోక్యానికి హర్షం

అనుబంధ కళాశాలల ఉపాధ్యాయసంఘ తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 28

యూనివర్సిటీ సవరణ బిల్లుల విచారణలో ప్రధాని జోక్యం కల్పించుకొన్నందుకు హర్షాన్ని ప్రకటిస్తూ అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం నేడు న్యూ సైన్సు కాలేజీలో జరిగిన సమావేశంలో ఒక తీర్మానం చేసింది. అందరికి సంతృప్తికరంగా వుండేటట్టు ఈ వ్యవహారాన్ని పరిష్కరించేందుకై త్రైపక్ష సమావేశాన్ని ప్రధాని సూచించగలరన్న ఆశాభావాన్ని తీర్మానం వ్యక్తం చేసింది.

యూనివర్సిటీ కాలేజీలలో పని చేసే ఉపాధ్యాయులకు లభిస్తున్న వేతనాలమేరకు అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల వేతనాలస్కేళ్ళను సవరించవలసిందని సమావేశంయూనివర్సిటీ గ్రాంట్లసంఘాన్ని కోరుతూ ఈ క్రింది గ్రేడ్‌లను సూచించింది. అధ్యాపకులకు 400-800 రూపాయలు, అయోగ్యాభారి పకులకు 700-1100 రూపాయలు, ప్రిన్సిపాల్స్‌కు 1000-1500 రూపాయలుగ్రేడ్ లనిర్ణయించాలని అనుబంధ కళాశాలల టీచర్ల సంఘ కార్యవర్గం తెలిపింది.

అనుబంధ కళాశాలలలోను యూనివర్సిటీలోను దానికి సంబంధించిన కాలేజీలలోను పనిచేయు ఉపాధ్యాయుల వేతనాల స్కేళ్లలో వ్యత్యాసం వున్నందుకు టీచర్ల కార్యవర్గం విచారాన్ని వెల్లడించింది

ఇదేమాదిరి తీర్మానాలు చేయవలసిందని వివిధ రాష్ట్రాలలోని అనుబంధ కళాశాలల ఉపాధ్యాయ సంఘాలను కోరడానికి సమావేశం నిశ్చయించింది.

పాకిస్తాన్‌కు చైనా ఆయుధ సహాయం

న్యూఢిల్లి, డిసెంబర్ 28

పాకిస్తానీ సైనికబలం మరో మూడు పదాతిదళాలను చేర్చి, పటిష్టం చేయబడినదనీ, ఈ అదనపుదళాల కవసరమైన ఆయుధాలు చైనానుంచి విమానాలలో సరఫరా అవుతున్నాయని లండన్ టైమ్సు పత్రిక కరాచీ విలేకరి తెలియచేస్తున్నారు.

పాకిస్తాన్ దృష్టిలో కొత్తవిమానాల అవసరం ఎక్కువగా కన్పిస్తున్నదనీ, చైనా, ఇండోనీషియాలు రెండూ మిగ్ విమానాలను యిస్తామని పాకిస్తాన్‌కు తెలియచేశాయనీ, కొంతమంది పాకిస్తానీ విమానచోదకులు చైనాలో మిగ్ విమానాలను నడపడంలో శిక్షణ పొందుతున్నారని వార్తలు వస్తున్నాయని కూడ ఆ విలేకరి వ్రాశాడు.

కరాచీ రేవులో ఇండోనీషియా నౌకాదళానికి చెందిన నౌకలు, జలాంతర్గాములు ఉనికిని గురించి ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ అయుధబలాన్ని పెంపొందించడానికి మిత్రదేశాలు చేస్తున్న సహాయానికి అది నిదర్శనమనీ, రెండు వారాల క్రిందట సౌహార్ద పర్యటన పేరుతో అవి అక్కడికి వచ్చాయనీ, వాటిని పాకిస్తాన్‌కు అప్పగిస్తే యివ్వడంగానీ, పూర్తిగా యిచ్చివేయడం గానీ జరిగివుంటుందని అనుకుంటున్నారని కూడ ఆ విలేకరి తెలుపుతున్నారు. ఇండోనీషియా నౌకాదళానికి చెందిన ఆరు నౌకలు రెండు జలాంతర్గాములు, మైన్‌స్వీపర్ గల రెండు నౌకలు ఒక పెద్ద మోటారు జలాంతర్గామి సదవ కరాచీ రేవులో ఉన్నాయి.

రవాణాఖర్చు మనం భరించకుండా గోధుమల దిగుమతి

అమెరికాకు స్పష్టంచేసినట్టు సుబ్రహ్మణ్యం

ప్రకటన: జాన్సన్‌తో చర్చలపట్ల సంతృప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

దేశంలోని ప్రస్తుత అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికిగాను, మామూలుగా దిగుమతి చేసుకునే మొత్తంకన్నా ఎక్కువ మొత్తంలో పి. ఎల్. 480 ఒప్పందం రెండవ భాగాన్నమనుసరించి ఆహారధాన్యాలను సరఫరా చేయవలసినదిగా అమెరికాను ఇండియా కోరినది.

480 ఒప్పందం రెండవ భాగం క్రింద రవాణాఖర్చులను అమెరికా చెల్లిస్తుంది. ఆహారధాన్యాల సరఫరాలను కరువు నివారణ చర్యగా పరిగణిస్తుంది.

ఆహారధాన్యాల సరఫరాలను గూర్చి అమెరికా అధికారులతో చర్చలు జరిపి స్వదేశానికి తిరిగివచ్చిన కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు యీ విషయం తెలియచేశారు.

భారతదేశానికి ఖరీఫ్ పంట కాలంలో కోటి టన్నుల ఆహారధాన్యాలు అవసరం కాగలవని, రాబీ పంటకాలంలో ఎంత లోటుపడేది ఇంకా అంచనా వేయలేదని తాను అమెరికా అధికారులకు చెప్పినట్టు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

రాబీపంట కాలంలో ఆహారధాన్యాల కొరత 40 లేక 50 లక్షల టన్నుల వరకు ఉండవచ్చునని అభిజ్ఞవర్గాలవారంటున్నారు. పి.ఎల్. 480 ఒప్పందం ప్రకారం భారతదేశం సాధారణంగా 60 లేక 70 లక్షల టన్నుల వరకు ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నది. అనగా పి.యల్. 480 ఒప్పందంలోని రెండవ భాగాన్ని అనుసరించి 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సరఫరా చేయవలసినదిగా భారతదేశం అమెరికాను కోరినదన్నమాట.

ఆహారధాన్యాల దిగుమతికిగాను రవాణా ఖర్చులకు విదేశీమారకద్రవ్యం చెలించడంలో భారతదేశం ఎదుర్కొంటున్న ఇబ్బందులనుగూర్చి అమెరికా అధ్యక్షులు జాన్సన్‌కు, అమెరికా అధికారులకు వివరించి చెప్పానని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

"ఇక్కడి పరిస్థితిని వారికి వివరించి చెప్పాను. అమెరికా సాధ్యమైనంత వరకు మనకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నది" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆహారధాన్యాలను అధికంగా పంపించే అనేక దేశాలకు భారతదేశం ఇదివరకే విజ్ఞప్తి చేసినదని ఆయన అన్నారు. అతడు ఆ దేశాల పేర్లు చెప్పడానికి అయిష్టతనుకనబరిచారు.

వాషింగ్టన్‌లోని చర్చలు తనకు పూర్తిగా సంతృప్తిని కలిగించాయని ఆయన అన్నారు. 480 ఒప్పందం క్రింద ఆహారధాన్యాల సరఫరాపై అమెరికా ఎట్టి పరతులు విధించడానికి ప్రయత్నించలేదు. 1966 సంవత్సరం అతటా ఆహారధాన్యాల సరఫరాను గూర్చి చర్చలు జరిపాను. ఇదే దీర్ఘకాల ఒప్పందమని మీరంతా అనవచ్చు అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతుల అనుసరణ : సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 28 (యు. ఎన్. ఐ.)

ఆహార స్వయం సమృద్ధి సాధించడానికి ఆర్థిక పురోభివృద్ధికి అతి పురాతన వ్యవసాయ పద్ధతులకు స్వస్తి చెప్పవలసిందిగా, నానాటికీ పెరిగిపోతున్న జనాభాను అరికట్టడానికి కృషి చేయవలసిందిగాను కేంద్ర ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

వామింగ్టన్ మండి నేటి ఉదయమే స్వదేశానికి తిరిగి వచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యం, భారతి వ్యవసాయ పరిశోధనా సంస్థ పోస్టు గ్రాడ్యుయేట్ స్కూలు స్నాతకోత్సవంలో మాట్లాడుతూ పై విధంగా విజ్ఞప్తి చేశారు.

పంటల దిగుబడిని పెంచాలంటే మనం మన పాత పద్ధతులను పూర్తిగా మార్చుకోవాలని ఆయన అన్నారు.

మన వ్యవసాయ పద్ధతులలో ఆధునిక విధానాలను అవలంబించడం వల్ల మన రైతాంగానికి కాని, మన పెద్దల గౌరవానికి కాని ఎట్టి నష్టం వాటిల్లదని ఆయన అన్నారు.

పి. ఎస్.పి. అధ్యక్షుడుగా తిరిగి శ్రీ గోరే

బొంబాయి డిసెంబర్ 28 (పిటిఐ)

ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడుగా తిరిగి శ్రీ ఎస్. జి. గోరే ఎన్నికైనారు. ప్రధానకార్యదర్శిగా తిరిగి శ్రీ ప్రేమ్‌కాపాడ్ ఎన్నికైనారు.

మద్యపాన నిషేధం సడలింపుపై మైసూర్ మంత్రి రాజీనామా

బెంగుళూరు, డిసెంబర్ 28 పి.టి.ఐ

మైసూర్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పదవికి శ్రీమతి యశోధరా దాసప్ప రాజీనామాసమర్పించారు.

అయితే ఈ రాజీనామా ముఖ్యమంత్రి ఇంకా ఆమోదించలేదు.

మద్యనిషేధం అమలులోఉన్న ప్రాంతాలలో ఆ చట్టాన్ని సడలించాలనే మంత్రివర్గం నిర్ణయంగైకొన్న కారణంగా తాను రాజీనామా చేసినట్టు ఆయన నేటి ఉదయం తెలిపారు.

ఈ విషయంపై రాజీపైకి ఖరినిలమవనరించేలేదని వచ్చేనెలఒకటవ తేదీ నుండి తాను మంత్రిపదవిలో ఉండలేవడం లేదనీ ఆమె చెప్పారు. రాజీనామా పత్రాన్ని ఆమోదించవలసినదిగా ముఖ్యమంత్రికి ఈ లోగా నచ్చ చెప్పుతానని ఆమె అన్నారు.

మద్యపాన నిషేధాన్ని సడలించడానికిసంబంధించిన నిబంధనలుగెజిట్‌లో ప్రచురితమైన ఈ నెల 16 వ తేదీనేతమ రాజీనామా పత్రం పంపినట్టు ఆమె తెలిపారు.

మునియేరు కాలువ త్రవ్వకానికి 13 లక్షలు మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 28

ఖమ్మంజిల్లా మధిర తాలూకాలో ఇల్లూరు, రాయపట్నం, ముదువల్లి గ్రామాల భూములకు నీటి సరఫరా సౌకర్యం కల్పించడానికి మునియేరు ప్రాజెక్టు క్రింద ఇరిగేషన్ సౌకర్యం విస్తరణకు కాలువ త్రవ్వకానికై రాష్ట్ర ప్రభుత్వం 13 25 800 రూపాయలు మంజూరు చేసినది.

17 మున్సిపాలిటీలకు 140 లక్షలు ఎల్.ఐ.సి. రుణం మంజూరు

మంత్రి చెంచు రామానాయుడు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ డిసెంబర్ 28

రాష్ట్రంలో నీటిసరఫరా డ్రెయినేజి పథకాలనిమిత్తం 17 మున్సిపాలిటీలకు రుణాలుఇవ్వడానికి జీవితబీమా కార్పొరేషన్ అంగీకరించింది.

ఈవిధంగాఇచ్చే రుణపుమొత్తం 1.40 కోట్లరూపాయలు. రుణపు మొత్తాన్ని, సంవత్సరానికి 7 శాతం వడ్డీతో 20 వత్సరాలలో తిరిగిచెల్లించాలి. ప్రస్తుతం బ్యాంకువడ్డీ రేటు 6 శాతం.

మున్సిపల్ పరిపాలనా శాఖమంత్రి శ్రీ చెంచు రామానాయుడు నేడు పత్రికాప్రతినిధులతో ఇక్కడ ప్రసంగిస్తూ ఈ విషయం వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ హామీపైన, జీవితబీమాకార్పొరేషన్ మున్సిపాలిటీలకు రుణాలు అస్తుందని మంత్రి చెప్పారు.

నీటిసరఫరా పథకాలనిమిత్తం దిగువ పేర్కొనిన మున్సిపాలిటీలకు రుణం లభిస్తుంది.

విజయవాడ 17 లక్షలు, తిరువరూరు (కి.75 లక్షలు పలూరు 11.75లక్షలు కర్నూలు 6 84 లక్షలు, కాకినాడ 7.05 లక్షలు, విజయనగరం 2.48 లక్షలు, రాజమండ్రి 10 లక్షలు తెనాలి 6 లక్షలు, అమలాపురం 10 లక్షలు, సూర్యాపేట 9 72 లక్షలు నిర్మల్ 8.48 లక్షలు.

డ్రెయినేజి పథకాల నిమిత్తంవిజయవాడ మున్సిపాలిటీకి 16 లక్షలు, నెల్లూరు మున్సిపాలిటీకి 20 లక్షలు రూపాయలు రుణం లభిస్తుంది.

ఈ పథకాలు శీఘ్రంగా పూర్తి చేయాలని కాంక్షిస్తున్నందువల్ల పైన పేర్కొనిన రుణపు మొత్తాలు రెండు, మూడు నెలల లోపల మున్సిపాలిటీలకు అందచేస్తారని మంత్రి చెప్పారు.

చైనా ఆక్షేపణపై ఖండన

న్యూఢిల్లి, డిసెంబర్ 28 (పిటిఐ)

"చైనా రెవ్యూ" పత్రికను నిషేధించినందుకు చైనా ఆక్షేపణచెల్పడం అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమే నని ఇండియా చైనాకు తెలియజేసినది.

నిన్నటిదినం చైనా రాయబార కార్యాలయానికి అందజేసిన ఒక లేఖలో పై విషయాన్ని పేర్కొన్నారు. చైనా ఆక్షేపణ అనవసరమైనదనీ, అది చెల్లదనీ ఇండియా పేర్కొన్నది.

పచ్చనెల 4 రోజులు పోరాట విరమణకు వియత్నాం కాంగ్ ప్రతిపాదన

సైగాన్, డిసెంబర్ 28 (రాయిటర్)

వియత్నామ్ సంవత్సరాది సందర్భంగా వచ్చే నెలలో నాలుగు రోజులు పోరాటాన్ని విరమించాలని వియత్‌కాంగ్ పక్షం వారు దక్షిణ వియత్నామ్ ప్రభుత్వాన్ని నేడు కోరారు.

వియత్‌కాంగ్ రహస్య రేడియో కేంద్రం నేటి రాత్రి పై ప్రకటనచేసినది.

వియత్నామ్ సంవత్సరాది "టెట్" పండుగ సందర్భంగా జనవరి 20వ తేదీ మొదలు 23వ తేదీ వరకు నాలుగురోజులు పోరాటవిరమణ జరగాలని ఆ ప్రకటనలో కోరారు. జాతీయ విమోచనోద్యమ సమాఖ్య అధ్యక్షుడు ఎన్. గుయెన్ హుతో పై విధంగా విజ్ఞప్తి చేసిందని రేడియో పోర్కొనింది.

అమెరికా మౌనం

వాషింగ్టన్:- వియత్నామ్ సంవత్సరాది సందర్భంగా నాలుగు రోజులు పోరాట విరమణకు వియత్కాంగ్ చేసిన అభ్యర్థనపై వెంటనే వ్యాఖ్యానించడం జరగదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

వియత్నామ్ పోరాటానికి సంబంధించిన విషయాలపై తాను ఇప్పుడు చర్చించజాలనని ఆ ప్రతినిధి విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులు

ఇది ఇలా ఉండగా, అమెరికన్, దక్షిణ వియత్నామ్ విమానాలు ఉత్తర వియత్నామ్‌లోనిస్థావరాలపై దాడులు కొనసాగించాయి.

నేటి ఉదయంతో అంతమైన 24 గంటల కాలంలో ఈ దాడులు జరిగాయి. ఈ దాడుల ఫలితంగా సుమారు 600 భవనాలు ధ్వంసమైనట్టు విమానాల పైలెట్టు చెప్పారు.

దక్షిణవియత్నామ్ ఉత్తర ప్రాంతంలో విమానస్థావరాల పరిసరాలలో వియత్కాంగ్ గెరిల్లాలకు, అమెరికా సైనికులకు మధ్య సంభవించిన ఘర్షణలలో 63 మంది గెరిల్లాలు మరణించారు.

డానాంగ్ విమాన స్థావరానికి 7 మైళ్ళ దూరంలో నిన్న సంభవించిన ఘర్షణలో 56 మంది గెరిల్లాలు మరణించారని అమెరికా సైనిక ప్రతినిధి అన్నారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 110 మైళ్ల దూరంలో బుప్రాంగ్ చౌకీపై గెరిల్లా దళాలునేటి వేకువజామున రెండుపర్యాయాలు దాడులు జరిపారు. ఈ దాడులలో పెక్కుమంది సైనికులు గాయపడ్డారు.

50 మంది గెరిల్లాలు మరణించారనీ ఎదురుకాల్పులు జరపడంతో తక్కిన వారు వెనుదిరిగిపోయారని సైనికులు చెప్పారు.

పంచాంగం

బుధవారం డిసెంబర్ 29

స్వస్తి శ్రీ శోభకృన్నామ సంవత్సరం పుష్య శుక్ల పక్షి మధ్యాహ్నం గం. 12-08 నిల వరకు తదుపరి నిష్ణమి పూర్వాభాద్ర రాత్రి (తెల్లవారుజామున) గం. 2-02 నిల వరకు తర్వాత ఉత్తరాభాద్ర వర్జ్యం ఉదయం గం. 7-01 నిల నుండి 8-47 నిల వరకు.

ఉదయం పీ కొత్త ప్రయత్నములకు శుభము కాదు. కొత్త వ్యాపారముల ప్రారంభమూ వ్యాపారపు లవృద్ధి ములు, ఉద్యోగ ప్రయత్నములు, గృహములు, భూములు కొనుగోలు చేయుట, స్వీకులేషన్ మానుకొనుటయే మంచిది.

మధ్యాహ్న పాయం సమయములు, వ్యవహారగ సభలలో, క్రీడారంగసంబంధ విషయములకూ వ్యాపారసంబంధ విషయములకు ప్రయాణములకూ శుభము.

వ్యాపార రంగం- వెండి దర మాత్రమే హెచ్చును, బంగారమూ మూసెలు, నూనె గింజలు, ప్రత్తి జనపనార, స్టాకులు, షేర్లు యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

బుధవారం, 29 డిసెంబర్ 65

నాలుగు స్తంభాలాట

ఆహార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ టి. ఏ. పాయ్ కొత్త సంవత్సరం నుండీ చైర్మన్ పదవి నుండి అచ్చికంగా తప్పుకుంటున్నారు. ఒక సంవత్సర కాలం ఆ పదవీ భారాన్ని వహించాక యిక చాలునని ఆయనకు అనిపించింది. ఒక పెద్ద ప్రయివేటు బ్యాంకింగు సంస్థ అధినేతగా ఉంటూ, ప్రభుత్వం ఆహ్వానం పైన ఆ హా ర కార్పొరేషన్ చైర్మన్ పదవిని చేపట్టారు. ప్రభుత్వం పాలసీ విధానాల చట్రంలో యిమిడి ఉంటూ, ఫలవంతమైన కృషి చేయడం సాధ్యం కాదని ఒక సంవత్సరం అనుభవంలోనే గ్రహించి గుంభనంగా వైదొలగుతున్నారు. కార్పొరేషన్ డైరెక్టర్లలో ఒకరుగా ఉండి, చేయగల్గిన సేవ చేస్తానని అన్నారు.

మొన్న మద్రాసులో విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలు శ్రద్ధగా గమనించదగినవి. వా టి లో నిస్పృహ తొణికిసలాడుతున్నది. సదాశయాలతో, సాంకేతిక పరిజ్ఞానంతో, ఉత్సాహంగా పని చేద్దామన్నా సాధ్యంకాని రాజకీయ పెత్తందారీతనం దేశంలో ఉంది. దానినే ఆ యన ఎదుర్కోవలసి వచ్చింది. రాష్ట్రప్రభుత్వాల నిండు సహకారం లేనిదే కార్పొరేషన్ సక్రమంగా పని చేయలేదు. మైసూర్, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సంపూర్ణ సహకారాన్ని యిచ్చాయిగాని, తక్కిన రాష్ట్రాలు ఎన్నో అవరోధాలు కలిగించాయనిఆయన మృదువుగాఅన్నారు. అందువల్ల బహుశా విసుగెత్తి చైర్మన్ పదవి నదులుకున్నారు.

కొత్త చైర్మన్ దొరకడంలో కష్టం ఉండదు కాని, శ్రీ పాయ్ చెప్పిన పరిస్థితులు ఎలా మారిపోతాయి? మూల సమస్య ఒకటే: ఆహారం రాజకీయ ప్రలోభాలలో యిరుక్కు పోయింది. చైర్మన్ ఎవరైతే మాత్రం చేయగలిగేదేముంటుంది?

భారతదేశం సువిశాలమైనది. కాని, పాలకవర్గంలో అత్యధికుల హృదయాలు సంకుచితమైనవి. గొప్ప దేశపు వైశాల్యానికి తగినట్లుగాపాలకవర్గం హృదయ వైశాల్యాన్ని ప్రదర్శించలేక పోతున్నది. అధికారుల మూసు ఆలోచనా పరిధి, చిన్నదైనప్పుడు, దేశం మంత విశాలమైనదైనా ప్రయోజనం లేదు. నేటి జాతీయ సమస్యల కన్నింటికీ ఆ సంకుచితత్వమే మూల కారణం అదే లేకపోతే మనకిన్ని సమస్యలుండేవి కావు. దానికి తోడు ప్రజల కష్ట సుఖాలతో నిమిత్తం లేకుండా అ మ లు జరిగే బ్యూరోక్రసీవిధానాలు జాతి వికాసానికి అడ్డు తగలడానికి యింతకన్న ఏం కావాలి?

ధాన్యం ప్రొక్యూరుమెంటు, "లెవీ", విధానాలలో ఒ కొ క్క రాష్ట్రం ఒకొక్క విధానాన్ని అనుసరిస్తున్నది. జాతీయస్థాయిలో ఒక స్థిరమైన పాలసీ లోపించింది. ఆహార కార్పొరేషన్ ఏం చేయగలదు? కార్పొరేషన్ ఏ ర్పా టు సూత్రప్రాయంగా ప్రశంసనీయమే గాని, రాష్ట్రాలు కలిసి రానప్పుడు పరిస్థితి అయోమయంగా తయారవుతుంది. కార్పొరేషన్ స్థాపన వల్ల కొత్త పరిణామం వచ్చింది. ప్రొక్యూరుమెంటు ఖర్చులు పెరిగి, కొనుగోలు దారుడు ఆహారానికి ఎక్కువ ధర చెల్లించవలసివస్తున్నది.

అందరికీ బాహాటంగా తెలిసిన ఒక సత్యాన్ని శ్రీ పాయ్‌గారు అధికారికంగా పునరుద్ఘాటించడం మెచ్చుకోదగినది. దేశంలో ఉత్పత్తి అయే ఆహారం విషయంలో ప్రభుత్వానికి అందే గణాంక వివరాలు సరియైనవి కావు. అనగా అవి చాలా భాగం తప్పుడుఅంచనాలపై తయారైన అంకెలు.

అటువంటి గణాంక వివరాల ఆధారంగా పథకాలు వేసుకుంటేఆచరణలో విఫలం కాక ఏమవుతాయి?

అంతేకాదు: దేశంలో ఉత్పత్తి అయే ఆ హా ర ధాన్యాలలో నాలుగోభాగం పొలాలలోనే ఎలుకలు మొదలైనవాటిద్వారా ధ్వంసమవుతున్నదని మైసూరులోని కేంద్ర ఆహార పరిశోధక సంస్థ యిటీవల ప్రకటించింది. గిడ్డంగుల సౌకర్యం శాస్త్రీయంగా లేకపోవడంవల్లా రవాణాలోనూ, వాహనాలకు ఎత్తి దించడంలోనూ మొదలైన కారణాలవల్లా, మరొక నాలుగవవంతు వృథా అవుతున్నదట. అడుగడుగునా అసమర్థత! ఎలుకల బెడద నివారణ మార్గాలను సూచించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆరు మాసాల క్రితం నియమించిన కమిటీ యిప్పటికీ ఒక్కసారైనా సమావేశం కాలేదని శ్రీ పాయ్ వెల్లడించారు. బాధ్యతాయుతులైన పెద్దల పోకడలు అలా ఉన్నాయి!

తరచిన కొద్దీ ఇటువంటి పరిస్థితులే బైటపడుతున్నాయి. వాటన్నింటినీ కప్పి పెట్టి కేవలం నినాదాలతో పాలకవర్గం కాలక్షేపం చేస్తున్నది. అన్ని రాజకీయాలనూ తారుమారు చేయగల శక్తి ఆహార రంగానికున్నదని యిప్పటికీ అర్థం చేసుకోకపోవడం విచారకరం.

మొక్కజొన్న కథ

భారతదేశం మొత్తం ఎదుర్కొంటున్న ఆహార సమస్యతో పోల్చి చూస్తే చిన్న సమస్యగా గోచరించవచ్చుగాని, నికిందరాబాదు నగరపు ఆహార ధాన్యాల టోకు వర్తకుల సంఘం వారు ఒక విచిత్రమైన సమస్యను ప్రజల దృష్టికి తెస్తున్నారు. ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తెచ్చి, లిఖిత పూర్వకమైన విజ్ఞప్తులు పంపించి, మంత్రులను స్వయంగా సందర్శించి నప్పటికి ఫలితం లేకపోయిందని అంటున్నారు.

వారి సమస్య ఇది: సంఘ సభ్యుల వద్ద మూడు వేల క్వింటాళ్ల మొక్కజొన్న గింజలు ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా మొదలైన ప్రాంతాల నుండి కొనుగోలు చేశారు. వర్తకులు కొనుగోలు చేయవచ్చుననీ, ఎగుమతికి అనుమతి లభిస్తుందనీ, హైదరాబాద్ కలెక్టర్ జారీ చేసిన ప్రకటన ననుసరించి. సరుకు కొన్నట్లు సంఘ కార్యదర్శి అంటున్నారు. ప్రభుత్వాధికారులు ఆ సరుకును తనిఖీ చేశారట. ఎగుమతికి అనుమతిస్తామని హామీ నిచ్చారట.

అంతా జరిగాక, ఇప్పుడు ఎగుమతికి అనుమతిలభించడం లేదట. ముఖ్యమంత్రినీ, ఆహార మంత్రినీ స్వయంగా కలుసుకున్నా ప్రయోజనం లేకపోతున్నదట.

కారణమేమిటో వర్తక సంఘానికి అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ఈ లోపుగా సరుకు ముక్కిపోతున్నది. పురుగుపట్టి చెడిపోతున్నది. పెట్టుబడి నష్టమవడమేకాక యీ కరువు రోజుల్లో కొందరికి ఉపకరించే అమూల్యమైనఆహారం ఎవరికీ కొరగాకండా పురుగుల పాలవుతున్నది.

ఎగుమతియే ఎందుకు చెయ్యాలి? మొక్కజొన్నకు మనరాష్ట్రంలో గిరాకీలేదు. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మైసూరులలో విరివిగా వాడకారట. అక్కడ లోటు ఉన్నది. ఆ ప్రజలకుకావాలి. బియ్యం వలె మొక్కజొన్న నిలవ ఉండదు. మూడు మాసాలు దాటితే పురుగుపట్టి దుర్వాసనవేసి ఎవరికీ కొరగాకండా పోతుంది.

సంఘ కార్యదర్శి మా కార్యాలయానికివచ్చి సరుకు శాంపిల్ చూపించారు. ఆ శాంపిల్ ప్రకారం చూస్తే ముక్కిపోయి చెడిపోవడం ప్రారంభమైంది;పోనీ రాష్ట్రం నుండి ఎగుమతులు నిషేధించారా అంటే, సహకార సంఘాలు తమ సరుకును ఎగుమతి చేశాయట.

ప్రయివేటు వ్యాపారస్థులు లాభనష్టాలు సాంఘిక సమస్య కానేరదు. అంతపరకూ నిజమే; కాని, యీ కరువు రోజులలో ఎక్కడో అక్కడ ఎవరికో ఒకరికి ముఖ్యాహారంగా ఉపకరించేమూడుపేల క్వింటాళ్ళ మొక్కజొన్న యిలా నిష్కారణంగా వృథా అయి మనుషులకుఅందకండా పురుగుల పాలవుతున్నదంటే —అది నిస్సంశయంగా సాంఘిక సమస్య. అన్ని రకాల ఆహారాన్నీ అమూల్యంగా పొదుపు చేయాలని అహరహమూ ప్రబోధించే ప్రభుత్వం యీ వృథాకు కారణమవడం శోచనీయం కాదా?

ముఖ్యమంత్రి వెంటనే కలగచేసుకుని ఈ సమస్యను పరిష్కరించడం కనీస ధర్మం.

రాజకీయ పర్యావలోకనం

అయూబ్ సృష్టించిన పాకిస్తాన్ రాజ్యాంగం

పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ ఒకటవ మార్చి 1962 రోజు పాకిస్తాన్‌లో బేసిక్ డెమోక్రసీ అనే రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టాడు. ఇది ప్రజలు నేరుగా జరుపుకునేఎన్నికలూ పార్టీలు మొదట ఎనభై వేలమందిబేసిక్ డెమోక్రాటులను ఎన్నుకోగా ఆ బేసిక్ డెమోక్రాట్లు మాత్రమే ప్రెసిడెంటు ఎన్నికలో పాల్గొనవలసిఉన్నదిమామూలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పాకిస్తాన్‌కు పనికి రాదనే కారణంతోపరోక్షపు ఎన్నికల ద్వారా ప్రెసిడెంటును నిర్వాచకారాలతో ఎన్నిక చేయించడం కొనసాగనరల్ అయూబ్‌ఖాన్ యీ విధమైన రాజ్యాంగ పద్ధతిని పాకిస్తాన్‌కు నిర్ణయించాడు.

1947లో పరిపక్వతమంగా అమల్లోనికి వచ్చిన పాకిస్తాన్ రాజ్యాంగ సభ 1954 దాకా పాకిస్తాన్‌కు ఎలాంటి రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించలేక పోయింది. అప్పటిగవర్నర్ జనరల్ ఐస్ గులాం మహమ్మద్ ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందనే నెపంతో ఆనాటి రాజ్యాంగ సభను 24 అక్టోబర్ 1954నాడు రద్దుపరిశారాడు. వాస్తవంలో గవర్నర్ జనరల్ కున్నూ మంత్రిమండలి సభ్యులకున్నూ వారివారి అధికారాల మధ్యనప్రతిష్టంభన ఏర్పడడం వల్ల అలాజరిగింది. మంత్రులు రాజ్యాధినేత విశ్వాసానికి లోబడి యుండలా? లేక రాజ్యాంగ సభ విశ్వాసానికి బాధ్యత వహించాలా? అనే అంశంయీప్రతిష్టంభనకు మూలకారణం రెండవ జూలై 1955 నాడు పునః ప్రతిష్ఠ వహించిన రాజ్యాంగ సభ పాకిస్తాన్‌కు మళ్ళీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్నే ప్రసాదించింది. కానీ దేశంలోని రాజకీయవేత్తలు దురహంకారంతో మెలిగి అధికార దాహంతో పదవుల కోసం ప్రాకులాడుచూ అధికారం లోనున్న ముస్లింలీగ్ పార్టీకే గాకుండా యావత్తు పార్లమెంటరీ ప్రభుత్వ విధానానికే అవమానకరిలిగించేటట్లుగా దేశాన్ని కలగావులగం చేసివేశారు. అప్పటి గవర్నర్ జనరల్ ఐస్కిందర్ మీర్జా సైనిక నాయకుల అండతో అధికారాన్ని హస్తగతం చేసుకుని పదవజూలై 1958 నాడు పార్లమెంటరీ మంత్రివర్గాన్ని బర్తరఫు చేసి కేంద్ర రాష్ట్రీయ శాసన సభలను రద్దు పరచాడు. ఇస్కిందర్ మీర్జా ఏ గొడ్డలితో ప్రజాస్వామ్యాన్ని నరికివేశాడోఆగొడ్డలి పెట్టే అతని అధికారాన్ని పదిరోజుల్లోనే అంతం చేసివేసింది. జనరల్ అయూబ్‌ఖాన్ దేశంలోని సర్వాధికారాలను హస్తగతం చేసుకుని "మార్షల్ లా"అనబడే కవచాన్ని ధరించిపాకిస్తాన్ నియంతయై కూర్చున్నాడు. తన అధికారాన్ని పటిష్ఠంచేసుకోవడానికి అయూబ్‌ఖాన్ వెనువెంటనే పాకిస్తాన్ సుప్రీం కోర్టుకి చెందినపాహబుద్దీన్ అధ్యక్షతలో ఒకకమిషన్‌నియమించికొత్తరాజ్యాంగంయొక్క ముసాయిదా ప్రాయించాడు. ఆ కమిషన్ 6నెలలో నాధారంగా ఒకటవ మార్చి 1962 నుంచి పాకిస్తాన్‌లో "బేసిక్ డెమోక్రసీ" అనే రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. పాకిస్తాన్‌లో జియా ఖన్ అలీఖాన్ హత్య నాటివుంచి ఒక విప్లవలయాన్ని సృష్టిస్తూవచ్చిన రాజకీయ దుండగుల శిరచ్ఛేదనానికి పూనుకుని అయూబ్‌ఖాన్ పాకిస్తాన్‌లో ఈ లాంటి రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టాడు.

ఈమాతన రాజ్యాంగదృష్ట్యా రిపబ్లిక్ యొక్క పరిపాలనాధికారాలన్నీ ప్రెసిడెంట్ గుప్పెట్లో పెట్టబడ్డాయి ప్రెసిడెంట్ తన విధులను నిర్వర్తించడానికి ఒక మంత్రిమండలిని నియమించవచ్చు. మంత్రులుగా నియమింపబడేవారు అసెంబ్లీకి ఎన్నుకోబడే సాధారణ సభ్యులకి నిర్ణయించిన అర్హతలు గలిగినవారై యుండాలి. వీరు ప్రెసిడెంట్ కౌన్సిల్‌లోని మంత్రులుగా

జి. వేంకటరామారావు

చెలామణి అవుతారు. అసెంబ్లీ సభ్యులు మంత్రులుగానటమనేదిపాకిస్తాన్ రాజ్యాంగంలో లేదు. వీరు అసెంబ్లీ సభ్యులౌతే అసెంబ్లీ సభ్యత్వాన్ని త్యజించ వలసిన అవసరంలేదు. అయితే అసెంబ్లీ ఓటింగ్‌లో వీరు పాల్గొనరు.అసెంబ్లీకి జవాబుదారుగా నుండరు అసెంబ్లీ సభ్యుల విశ్వాస విశ్వాసాలతో వారి పదవుల కేలాంటి బాధ్యతలేదు. వారు బాధ్యత వహించేది ఒక్క ప్రెసిడెంట్ కే. కాబట్టి పాకిస్తాన్ మంత్రుల పదవీకాలం ప్రెసిడెంటు దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి యుంటుంది. వారి అధికారాలు ప్రెసిడెంట్‌కు సలహాల నివ్వడానికి ప్రెసిడెంటు ఉత్తర్వులను అమలుపరచడానికిమాత్రమేపరిమితమైయున్నాయి. పాలనా యంత్రాంగాన్ని రూపొందించడంలో వారి ప్రతిభా వ్యుత్పత్తుల ప్రమేయం చాదాపు వుండక్కి.పాకిస్తాన్ ప్రజలచేత ఎన్నుకొనబడిన ప్రతినిధులు పాలనాధికారంగాన్ని ప్రజా సంక్షేమ దృష్ట్యా నిర్వహించే శక్తి సామర్థ్యాలను కోల్పోయినందుకు రిపబ్లిక్ ప్రజల ఆర్థిక సైతిక పునరుద్ధరణకు ప్రెసిడెంట్ ఒక్కడేబాధ్యత వహించాలనే మాత్రమే యీ రాజ్యాంగం యొక్క సృష్టికి మూలకారణం.

ఒక చట్టం జాతీయఅసెంబ్లీచేత ఆమోదించబడ్డాక అది శాసనంగా రూపొందుటకు ప్రెసిడెంట్ అంగీకారంకోసం పంపబడుతుంది. ప్రెసిడెంట్ మధ్యన, జాతీయ అసెంబ్లీ మధ్యన ఏమైన ప్రతిష్టంభన ఏర్పడే సమస్య ఉత్పన్నమైతే బేసిక్ డెమోక్రాట్లు రెఫెరెండంద్వారా పరిష్కరించి వేస్తారు. ప్రెసిడెంట్ పైకారోపణలేసే విధానం పాకిస్తాన్ రాజ్యాంగంలో అతి ముఖ్యమైన ఘట్టం. గౌర శ్రేయస్సుదృష్ట్యా ప్రెసిడెంట్ పదవీ అభిశంసనియమైతే, ఎందువల్లనైనా పరిపాలనా సామర్థ్యాన్ని కోల్పోయినవాడైతే మొత్తం అసెంబ్లీలోని మూడవవంతు సభ్యులకు తక్కువగాకుండా ప్రెసిడెంట్ పైనేరారోపణ నిర్మాణాన్ని ప్రవేశపెట్టవచ్చు. ఈ అభిశంసన ఆమోదించబడాలంటే అసెంబ్లీలోనివాల్గింటిలో మూడవవంతు సభ్యులు అనుకూలంగా ఓటువేయాలి.అలాగాక పోతేయీతీర్మానాన్ని ప్రవేశపెట్టిన సభ్యులు అసెంబ్లీ సభ్యత్వాన్ని కోల్పోయిన వారగుదురు దేశంలో అత్యయిక పరిస్థితి వాటిల్లినప్పుడు ఎప్పటికప్పుడే ప్రెసిడెంటు ఏదైనా శాసనాన్ని 'ఆర్డినెన్సు' రూపంలో ప్రకటించవచ్చును. ఈ ఆర్డినెన్సు అసెంబ్లీలో చర్చించబడ్డా అసెంబ్లీ సభ్యులు దీనిని నిరాకరించలేరు.

పాకిస్తాన్ది మత ప్రాతిపదికరాజ్యాంగం. దయా స్వరూపుడూ దీన బాంధవుడైన అల్లా పాకిస్తాన్ ముస్లిం ప్రజలకు వ్యక్తిగతంగా నమస్కారం ఇస్లాం మత బోధనలు ఆచరణలో పెట్టుకుని జీవించే విధానాన్ని ప్రసాదించుగాక. అనేస్తుతితో యీ రాజ్యాంగం అల్లా పరం చేయబడింది. ముస్లీమేతరుడైన వ్యక్తి పాకిస్తాన్ ప్రెసిడెంటు పదవికి పోటీ చేయలేడు. దైవనిందిత జీవితంలో ప్రజలలో ఇస్లాం మత సిద్ధాంతాలను పటిష్ఠం చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాల నివ్వడానికి ఒక సలహా సంఘాన్ని నియమించుటకు పాకిస్తాన్ రాజ్యాంగంలో ఏర్పాటు ఉంది. సాధారణంగా సుప్రీం కోర్టులకుండే అధికారాలు యీ సంఘానికున్నాయి.వ్యాయసూత్ర నిర్ణయాలకు మేరకుండా పాలక వర్గాన్ని శాసన సభలను అదుపు ఆజ్ఞలలో పెట్టడానికి కూడా యీ సంఘానికి అనన్యమైన అధికారాలున్నాయి.

భౌగోళికంగాభాషాపరంగాసాంస్కృతికంగా ఆర్థికంగా పాకిస్తాన్ తూర్పు పశ్చిమ భాగాలుగా చీలివుంది. ఈరెండు ప్రాంతాలను బంధించి ఒకే వాహనంలో పడవేస్తేనే తప్ప ఇవి ఏక మార్గంలో పయనించలేవు. ఈమార్గంనుంచివెంట్రుకవాసి ఏ పార్శ్వం ప్రక్కకు తొలిగినా పాకిస్తాన్ విచ్ఛిత్తికి కారణ మౌతుంది. అందుకోసం పాకిస్తాన్ రాజ్యాంగం "మతం" అనే వాహనంలో యీరెండు ప్రాంతాలను పెట్టి బంధించివేసింది.

నియంతృత్వమే అధమం. అందులో సైనిక నియంతృత్వం అధమాధమం. సైనిక పరాజయం వలన సైనిక నియంతృత్వం అట్టేకాలం అధికారంలో నుండలేదు. ప్రెసిడెంటు అయూబ్ భవిష్యత్తు కూడా ఎప్పుడు ఎలా మారుతుందో కాలమే నిర్ణయించాలి.

ప్రాచీన భారతీయ తాళపత్రగ్రంథం పునరుద్ధరణ

గత ఆగస్టు నెలలో దక్షిణ తుర్కిమెనిస్తాన్‌లో ఒక గమనార్హమైన సంఘటన జరిగింది. బైరమ్-అలీ అనే పట్టణానికి 6½కిలోమీటర్ల దూరాన, రైతులు తమపొలానికి అడ్డంగావున్న ఒక ప్రాచీన కట్టడాన్ని తొలగిస్తూ వుండగా భూమిలో పాతిపెట్టబడిన ఒక ప్రాచీన మృణ్మయ పాత్ర కనిపించింది. అందులో 4 రాతి బుద్ధ విగ్రహాలు (వాటిలో ఒకదానిపై బంగారుపూత పెట్టబడినది) అనేక నస్సానిక్ నాణాలు. పూసలు, పవో అక్షరాలు రాయబడిన పచ్చి ఇటుకలాంటి ఫలకమూ వున్నాయి.

అప్పుడు, అదృష్టవశాత్తు ఆచోటికి దగ్గరలోనే ఒక సోవియట్ పురావస్తు పరిశోధక బృందం పనిచేస్తోంది. అందుచేత ఆ రైతులు అక్కడికి వెళ్ళి ఎ. గాన్యానిన్ అనే పురావస్తు పరిశోధకుని పిలుచుకుపచ్చారు. పురావస్తు పరిశోధనలో నిపుణుడైన గాన్యానిన్, ఆ వస్తువులను పరిశీలించి, అది ఇటుకరాయి కాదని, తాళపత్రాలు ఒకదానికొకటి అంటుకుని అలా అయిపోయాయని వాటిమీదవున్న లిపి బ్రాహ్మీ లిపి అని తెలుసుకున్నారు. వాటి ప్రాముఖ్యాన్ని ఆయన వెంటనే గుర్తించారు. లోగడ కారా—తెపెలో సోవియట్ పురావస్తు పరిశోధకులు బి. ప్రవిస్కీ కనుగొన్న లిపితోకూడిన చిన్న చిన్న మృణ్మయ పాత్రలేగాని, తనకివ్వబడి కొన్నివందల తాళపత్రాలు దొరికాయి. విగ్రహాలను తా స్కెంట్ మ్యూజియంలో పెట్టి, ఆయన ఆ పాత్రపత్రులను తీసుకుని పరావరి లెనిన్‌గ్రాడ్‌కు వెళ్ళారు.

లెనిన్‌గ్రాడ్‌లోని పురావస్తు పరిశోధక పండితులంతా ఆసక్తితో గాన్యానిన్‌ చుట్టూ మూగారు. కాని, రాయిలాగ ఇటుకలాంటి అతుక్కుపోయిన ఆ తాళపత్రాలనుచూసి నిరుత్సాహం చెందారు. అలాంటివాటిని పునరుద్ధరించడంలో ఎంతో అనుభవమూ నైపుణ్యమూగల గాలినా మకరిఖనా కూడ. వీటిని పునరుద్ధరించే పని చేబట్టడానికి నిరాకరించారు.

ఆ తాళపత్రాలు, చేతితో తాకి నప్పుడేగాక, మనం పీల్చి విడిచిపెట్టే గాలిసోకినా కూడా పొడం పొడుం అయిపోతున్నాయి. అలాంటి తాళపత్రాలను పునరుద్ధరించిన అనుభవం లెనిన్‌గ్రాడ్‌లో ఎవరికీలేదు. వీటన్నిటి దృష్ట్యా ఈ సమస్యను పరిష్కరించడం అసాధ్యంలాగనే కనిపించింది.

చాలా దీర్ఘమైన చర్చలు జరిపిన తరువాత కూడా ఇబలాఖం లేదని, వాటిని ఒక పెట్టెలో భద్రపరచారు. కాని మర్నాడు మకరిఖనా అనే శాస్త్రజ్ఞురాలి మనస్సు వుండబట్టలేక ఆ పెట్టెను తెరచి చూశారు. వాటిని చూస్తే ఆమెకు భయంవేసింది. తళతళలాడ తరబడి గాలి తగలకుండా వుండే పెట్టెలో తీయగానే ఆ ఎడారి వేడిమికి ఎండిపోయిన ఆ తాళపత్రాలు లెనిన్‌గ్రాడ్ వాతావరణంలోని చెమ్మకు పీల్చుకొని సాగాయి. అందు మూలంగా పైపత్రాలు ఉబ్బి, లోపలనున్న పత్రాలపై ఒత్తిడితెచ్చి వాటిని మన కళ్ళముందే నుగుచేస్తున్నాయి.

ఒక ఒక గంటకూడా వృథాచేయకూడదు. చేస్తే ఈ అపూర్వపురావస్తువు తనరహస్యాలను మనకుతెలుపకుండానే నాశనమై పోతుంది. అందుచేత మకరిఖనా చివరకు ఆపని చేబట్టి, తమపదేళ్ళ అనుభవాన్ని విజ్ఞానాన్ని ఉపయోగించి వాటిని పునరుద్ధరించాలని నిశ్చయించుకున్నారు. ఏక బిగిని మూడు రోజులు ఆపని మీదనే వున్నారు. ఆ తాళపత్రాలకు రెండువైపులాకూడా లిపివుండడం చేత వాటిని విడదీయడం చాలాకష్టమైపోయింది. అయినా అత్యంత సునిశితమైన దుర్భిణిని ఉపయోగించి వాటిని జాగ్రత్తగా విడదీసిఒక పత్రానికి మరొక పత్రానికి మధ్య పల్చని జెలిటిన్ కాగితాలను పెట్టుకుంటూ వచ్చారు. ముక్కలైపోయిన విభాగాలను ఎంతో శ్రమపడి ఒక వరుసక్రమంలో పెట్టారు.

ఇదివరలో ఆమె పునరుద్ధరించిన ప్రాచీన పత్రాలకూ దీనికి వ్యత్యాసం వున్నట్టు ఆమె తెలుసుకున్నారు. దీనిలో దస్తూరి వేరుగావుంది. అంతేగాక ఈ పత్రప్రతి అంతా తాళపత్రాలమీదనే లేదు. కొన్ని కొండరావిచెట్టు బెరడులు కూడా వున్నాయి.

త్వరలోనే, మార్గరితావారోబ్యోవా లిస్తోవస్కయా, అనే మరొక భారత విద్యాధ్యయనవేత్తకూడా వచ్చి ఆమెకు సహాయం చేయనారంభించారు.

ఇంతవరకు 40 పేజీలు ఒక రూపంలోకి తీసుకురాబడ్డాయి. వాటిలోవున్న విషయాన్ని బట్టి అవి. బుద్ధుని ఉపదేశాలైన "ప్రతి మోక్ష సూత్రాల"కు వ్యాఖ్యానమని నిశ్చయమైంది. మహాయాన బౌద్ధానికి చెందిన "త్రిపిటక" సూత్రాలలో అది ఒక భాగం.

ఈ పత్రానికి చాలా శాస్త్రీయ ప్రాముఖ్యం వుంది. ఇంతవరకు ఆ బౌద్ధ సూత్రాలు మనకు సాంకేతికంగా నే లభించాయి. బౌద్ధ సూత్రాలు మాత్రమే సంస్కృత భాషలో లభించాయి. దీనిని బట్టి ఆ సూత్రాల మొదటి పాఠాంతరాలను నిరూపించి వీలవుతుంది.

త్వరితగతిని జరుగుతున్న పునరుద్ధరణ కార్యక్రమాన్ని బట్టి ఈ పని1968 ఆరంభానికి పూర్తి అవుతుందనిచెప్పవచ్చు అప్పటినుంచి మార్గరితా వాలోబ్యోవా లిస్తోవస్కయా, ఆ వ్యాత్ర పత్రానిచదివి వివరించ నారంభిస్తారు, ఇతర భారత విద్యాధ్యయన వేత్తలకుకూడా ఆ మెకు తోడ్పడవచ్చు. కాని దానిని పూర్తిగా వివరించి అధ్యయనం చేయడానికి మరికొన్ని సంవత్సరాలు పట్టవచ్చు.

ఆర్.టి.సి. బస్ సర్వీస్ అభివృద్ధికి వరంగల్ జనసంఘ్ సూచనలు

తాలూకా ఆర్గనైజర్ల సమావేశం వివరాలు

వరంగల్, డిసెంబర్ 28

భారతీయ జనసంఘం వరంగల్ జిల్లా శాఖ తాలూకా ఆర్గనైజర్ల సమావేశం తటస్థల ఇక్కడ జరిగింది. గత సంవత్సరం జిల్లాలో పార్టీ కార్యకలాపాల విస్తరణ ఆర్థిక పరిస్థితి. రాజకీయ వాతావరణ సమీక్షించారు.

జిల్లాలో జనసంఘంపట్ల ప్రజల అభిమానాలు పెరిగాయనీ వచ్చే సంవత్సరం సంఘ కార్యకలాపాలు మరింత పెద్ద ఎత్తున విస్తరింపజేయాలనీ నిశ్చయించారు.

వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల ప్రముఖ కార్యకర్తల సమావేశం వచ్చే జనవరి 2వ తేదీన వరంగల్‌లో జరపాలని కూడా నిశ్చయించారు.

రేపురాత్రి వరంగల్ మీదుగా పూరీ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లనున్న అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్‌కు జనగామ, భూజీ పేట, వరంగల్ రైల్వే స్టేషన్లలో మనంగా స్వాగతం ఇవ్వాలనికూడా నిశ్చయించారు.

వచ్చే సంవత్సరం ఏప్రిల్, మే మాసాల్లో నిర్వహించనున్న కేంద్ర సంఘం నాయకులకు ఆనందర్భంలో పెద్ద ముత్తాన్ని పార్టీ నిధికి సమర్పించాలని కూడా నిశ్చయించారు.

వివిధ జిల్లా కేంద్రాలలో పార్టీ సభలు, సమావేశాలు ఏర్పాటుచేసే శ్రీయుతులు అటల్ బిహారీ వాజ్‌పేయీ బచ్‌రాజ్ వ్యాస్ దీనదయాల్ ఉపాధ్యాయ, జగన్నాథరావు, జోషీలను ఆహ్వానించాలనికూడా నిశ్చయించారు.

సమావేశం ప్రారంభంలో ఇటీవల ఆర్.టి.సి. బస్సు ప్రమాదంలో దుర్మరణం పొందిన విద్యార్థి ఆత్మశాంతికి ప్రార్థన చేశారు.

ఆర్. టి. సి. వారి నిర్లక్ష్య వైఖరికి తీవ్ర నిరసన తెలుపుతూ ఒక తీర్మానం ఆమోదించారు. ఆర్. టి.సి. బస్సుల పరిస్థితిని కాగు పరచడానికి తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ కొమ్మిరి అంశాల ప్రకటనను ఈ సమావేశం విడుదల చేసింది.

జిల్లాలో ఆర్. టి. సి. బస్సుల అధ్వాన్నస్థితిని గూర్చి గత మే మాసాంతాన పరకాలలో జరిగిన మహాసభలో కొమ్మిరి సూచనలను రూపొందించి ఆర్.టి.సి.చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు పంపించడం జరిగింది. ఇంత వరకు కాగితాల మీద వ్రాతలతో కాలయాపన చేయడం తప్ప ఒక్క చర్య కూడా తీసుకోలేదు.

1. బస్సుల సంఖ్య పెంచాలంటే, ప్రయాణీకుల సంఖ్య తక్కువగా ఉందని వితండవాదం చేస్తున్నారు. తాముకొత్త బస్సులు వేయలేకపోతే ప్రైవేటు బస్సులు నడుపుకోవడానికైనా అనుమతి నివ్వాలి.

2. జిల్లాలోని అన్నిరూట్లకూ ఎక్స్‌ప్రెస్ బస్సులు వేయాలంటే దూరం ప్రయాణించేవారు తక్కువటారు. నిజానికి నరసంపేట, పరకాల, ఖమ్మం బస్సుల్లో అత్యధిక సంఖ్యాకులు డైరెక్టు ప్రయాణీకులే

3. మడికొండ, హసన్‌పర్తి, కరీంబాద్, రంగశాయిపేటలకు సిటీ బస్సులు నడపాలంటే సర్వే చేస్తున్నామని సమాధానం. ఈ సర్వే ఎన్ని సంవత్సరాలు పడుతుందో?

4. ప్రతి బస్సుమీద ముందూ, వెనకా బయలుదేరే స్థలం, వెళ్ళేస్థలం తెలుగులో రాయాలన్నాం. ఇది కొత్త విషయం కాదు. త్వరగా మేమిదివరకే చేశాం అన్నారు అధికారులు. కాని ఒక్క బస్‌మీద కూడా ఈ రాతలు కనిపించడంలేదు.

5. ప్రతి బస్ స్టేజీలోనూ బస్సుల రాకపోకల సమయాలు తెలియజేసే పట్టికలు పెట్టమన్నాం. బంక్షన్‌లలో తప్ప అంతటా పెట్టడం అసాధ్యం అంటున్నారు అధికారులు. వరంగల్, పరకాల జంక్షన్‌లే అయినా ఈ చోట్లలో కూడా ఈ సూచికలు లేవు మరి.

6) బస్సులను స్టేజీల వద్దనే ఆపాలన్నా

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన స్త్రీ పురుషులకు వార్త

ఈ [illegible] తమ [illegible] తిరిగి తమ [illegible] పొందవలెనన్న విశ్వఘనత కెక్కి 24సం॥ అనుభవము కల్గిన డా॥ రానా గారితో కలిసి సంతృప్తి జ్యోతి. కొత్త ఆరోగ్యం పొందండి. వ్యాధి ఏ కారణము వల్ల వచ్చినా, సరే నపుంసక శాస్త్రానికిహస్తవాశ్యానికి ప్రత్యేక మూలికాతైలము నమ్మకముతో చికిత్సపొందండి. వీర్యస్కలనము, అపుష్టి పొందండి నరముల బలహీనత (పైల్స్) ఒకవారములో నివారణ ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు జబ్బులు డా॥ రానా శ్రద్ధతో పరిశీలించగలరు. అత్యుత్తమమైన వైద్యులచే నివ్వగలరు. విజిటింగ్ కూడా చికిత్స అరువబడును చికిత్స రహస్యముగా నుంచబడును.

వేళలు: ఉ॥ గం 8 నుండి 1-00 వరకు సా॥ 4నుండి 8వరకు

రానా క్లినిక్

కె.యం.పి.ఎ బస్టాండు ఎదుట నారాయణగూడ హైద్రాబాద్

(BAP)

ఆంధ్రా నగరాల విలువు మీ వ్యాధులన్నిటికీ వైద్యవాచస్పతి

కవిరాజ్, పండిత్ దుర్గాదత్ శర్మతో సంప్రదించండి

హైదరాబాద్: జనవరి 1. ఉ 7-30 నుంచి 1-00 వరకు, 4-00 నుంచి 7-00 వరకు. జనవరి 2 ఉ 7-30 నుంచి 1-00 వరకు 4-00 నుంచి 7-00 గంటలవరకు. బాత్‌మహాల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్, ఫోన్ 35591.

వరంగల్: జనవరి 8. ఉ 7-30నుంచి మ 4-00 వరకు-హోటల్ నటరాజ్, లోడింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్ 282.

ఏలూరు: జనవరి 4. ఉ 7-30 నుంచి 4-00, పవన్ మహాల్ లాడ్జ్, ఫోన్ 90-ఎ.

కాకినాడ: జనవరి 5. ఉ 7-30నుంచి సా 5-00-మోడరన్ కేఫ్ లాడ్జ్, వజ్ర స్ట్రీట్, ఫోన్ 261.

విశాఖపట్నం: జనవరి 6. ఉ 7-30 నుంచి సా 6-00 - హోటల్ ఊటీ. డాబా గార్డెన్స్, ఫోన్ 2881.

రాజమండ్రి, జనవరి 7. ఉ7-30నుంచి సా 5-30-శాంతినివాస్, ఫోన్ 267.

కుచిలీపట్నం: జనవరి 8. ఉ 7-30 నుంచి మ 2-00-ఆంధ్రభవన్ హోటల్ ఫోన్ 16.

విజయవాడ: జనవరి. 8 మ 4-00 నుంచి రా. 7-00, జనవరి 9 ఉ. 7-30 నుంచి మ. 1-00 వరకు. మ. 4-00 నుంచి రా. 7-00 వరకు. వెల్‌కమ్ హోటల్. సుమతి బిల్డింగ్, గాంధీనగర్ ఫోన్ 286.

గుంటూరు: జనవరి 10, ఉ. 7-30 నుంచి సా. 5-00 వరకు-ఉడిపి శ్రీకృష్ణ భవన్ స్టేషన్‌రోడ్ ఫోన్ 181.

వెల్లూరు: జనవరి 11. ఉ. 7-30 నుంచి సా. 5-00 వరకు-హోటల్ అజంతా. ట్రంక్‌రోడ్, ఫోన్ 100.

చిత్తూరు: జనవరి 12-. ఉ. 7-30 నుంచి మ. 1-00 వరకు శాంతివిహార్. లాడ్జింగ్‌హౌస్, స్టేషన్‌రోడ్, ఫోన్ 242

మదనపల్లి, జనవరి 12. మ. 4-00 నుంచి రా. 7-00 వరకు-అశోకా హోటల్.

అనంతపూర్: జనవరి 13. ఉ. 7-30 నుంచి సా. 5-00 వరకు-రాయల్ రిక్రియేషన్ రూమ్స్, భక్తి బిల్డింగ్ బళ్లారి రోడ్.

కర్నూలు: జనవరి 14, ఉ. 7-30 నుంచి సా. 5-00 వరకు, వుడ్‌ల్యాండ్స్ హోటల్ ఫోన్ 220.

బళ్లారి: జనవరి 15, ఉదయం 7-30 నుంచి సా. 5-00 వరకు మీనాక్షిలాడ్జి, బెంగుళూరు రోడ్, ఫోన్ 362.

సమయానికల్లా వుండడం కోసం కారు వీలున్నచోటికి విమానంలో వస్తారు.

పైనతెలిపిన కార్యక్రమాన్ని గుర్తుంచుకుని, హృద్రోగము, నరములు బలహీనత, అజీర్ణ వ్యాధులు, పెత్తురు విరిగిపోవుట, ఉన్మాదము, హిస్టీరియా, అతిమూత్రము, తెల్లబట్ట, ఫిస్టులా, ఉబ్బసం, మూలశంక, అంగవైకల్యం మొదలైన వ్యాధులన్నిటి విషయంలో వీరి సలహాలను, చికిత్సను పొందండి.

KALPA PHARMACY
Navratna Chowk,
JULLUNDUR CITY
(East Punjab)

ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షా ఫలితాలు

HYDERABAD, Dec 28
The following is the provisional list of Register Numbers of private candidates who appeared for the S.S.L.C. Public Examination in October 1965.

ANDHRA VARSITY AREA

Srikakulam District

ఇండియన్ బరన్స్ 23-02 వద్ద తగు స్థాయిలో ప్రారంభమై 23-06 వద్ద ముగిసింది. టెక్స్టయిల్ మెషినరీ 20-40 నుండి 20-50 కు, గెస్ట్‌కీన్ విలియమ్స్ 16-87 నుండి 17-12కు ఇండియన్ కాపర్స్ 2-65 నుండి 2-72కు ఓరియంట్ పేపర్స్ 26—90 నుండి 27-20కు, డన్‌లప్ రబ్బర్స్ 20-50 నుండి 20-87 కు. హిందుస్థాన్ మోటార్స్ 14-25 నుండి 14-31 కు ఇండియన్ అల్యూమినియమ్స్ 24-87 నుండి 25-19కు, కేశోరామ్ రయన్స్ 19-19 నుండి 19-37కు, పెరిగాయి బుర్రా కూర్ బొగ్గు 12-50 వద్ద బారా అనపహార 12-50 వద్ద నిలకడగా ఉన్నాయి. బిర్లా అనపహార స్వల్పంగా పెరిగి 22-75 వద్ద ముగిసింది శ్రీ గోపాల్స్ పేపర్స్ ప్రారంభ ధర 21-50, వద్దనే ముగిసింది టైపూర్ ఉద్యోగ్ 9-31 వద్ద ఇండియన్ కేబుల్స్ 28-12, వద్ద తెచ్. 5-44 వద్ద రోహటాస్ 7-50 వద్ద (ప్రారంభం నుండి) మార్పులేకుండా ఉన్నాయి. ఒరిస్సా సిమెంట్స్ మాత్రం 10-31 నుండి 10-25 కు తగ్గింది.

సెక్యూరిటీలలో 3 శాతం (1966) కన్వర్షన్ రుణం 54-45 వద్ద నిలాపనగా ఉంది.

ముగింపు ధరలు (డిసెంబరు 28)

క్లియర్డ్ సెక్యూరిటీలు:- బిర్లా 22-75, గెస్ట్‌కీన్ 17-12, డన్‌లప్ రబ్బర్ 20-07. హిందుస్థాన్ మోటార్స్ 14-31, తెచ్. కెమికల్ 9-44, ఇండియన్ అల్యూమినియమ్ 25-19 ఇండియా కాపర్ 2-72; ఇండియన్ బరన్ 28006 ఓరియంట్ పేపర్ 27-20 రోహటాస్ ఇండస్ట్రీస్ 7-50, శ్రీ గోపాల్ 22-50

హాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:-

3 శాతం గవర్నమెంట్ పేపర్ 51-00 3 శాతం రుణం (1966) 55-45.

కాటన్స్ :- భారత్ కాటన్స్ 14-25

జూట్లు :- సెంట్రల్ ఇండియా 6-87; స్టాండర్డ్ 7-25

అనపహార:- కాలెడోనియన్ 94-00; హుగ్లీ 12-44; సైపాట 63-00; పేపర్ల 7-44.

సిమెంట్స్ :- బెంగాల్ పోర్టరీస్ 3-94.

కెమికల్స్ :- కెమికల్స్ అండ్ పైలర్స్ 18-19, ఇండియన్ ఎక్స్ ప్లోజిక్స్ 22-19:

ఎలెక్ట్రిక్ :- కలకత్తా 14-06: ది షేర్‌గడ్ పవర్ 110-00; ఎగువ జమురా 24-90.

ఇంజనీరింగ్ కంపెనీలు తెచ్. కె. స్టీల్ 16-50, మెషినరీ మ్యానుఫాక్చరింగ్ 18-90 సారన్ ఇంజనీరింగ్ 6-87

మిశ్రమ జాబితా :- అల్యూమినియమ్ కార్పొరేషన్ 9-37, బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 7-06, ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 12-00, గుడ్ ఇయర్ 15-62. గ్వాలియర్ రేయాన్స్ 34-25, హిందుస్థాన్ లీవర్ 19-75 హిందుస్థాన్ పిల్కింగ్టన్ గ్లాస్ 8-90. ఇండియన్ ఆక్సిజన్ 16-25 తెచ్. కె. సింథెటిక్ 11-75, వేసనల్ ఇన్సులేటెడ్ కేబుల్ 18-87 ఫిలిప్స్ కార్బన్ 11-00 యూనివర్సల్ ఎలెక్ట్రిక్ 6-25 విన్‌డ్రాగన్ 2-94, యూనియన్ కార్బైడ్ 22-50.

పేపర్ మిల్స్:- టిటాఘడ్ పేపర్ మిల్స్ 9-09. స్ట్రాబోర్డ్స్ 8-00 టిటాఘడ్ పేపర్ 3-19.

యూనిట్ రేటు

బొంబాయి, డిసెంబర్ 28

రేపటి రోజున (29వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు, అమ్మకపు ధర 10-15.

తిరిగి కొనుగోలు ధర 10 00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, డిసెంబర్ 28

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో గత కొద్ది రోజులుగా తగ్గుదల చూపిన ధరలు నేడునిలాపనంగా సాగాయి.

ఆముదాలు (ఏప్రిల్) ప్రారంభ ధర 101-87, కనీసధర 101-75 గరిష్టధర 102-75 ముగింపుధర 102-62

వేరుసెనగ రెడీ 175-00

వేరుసెనగ నూనె రెడీ 82-20.

అవిసెలు (ఏప్రిల్) 1. -75.

సగరమార్కెట్

తె.జయప్రకాశ్ రామ్‌అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలోల గ్రాముల తూకం

మంగళవారం 28-12-1965

వసుపు	100-00	138-00
కందులు	76-00	80-00
ఎర్రకందులు చిన్న	75-00	76-00
పెసలు	90-00	93-00
మినుములు	76-00	80-00
శనగలు	188-00	140-00
ఉలవలు	62-00	65-00
బెల్లం	40-00	55-00
మిర్చి	190-00	310-00
చింతపండు	190-00	270-00
ఉల్లిగడ్డ	25-00	32-00
గోధుమలు	140-00	150-00
ఎర్రగోధుమలు		
మక్క గోధుమలు		
కుసుమలు	103-00	106-00
నువ్వులు	170-00	205-00
యిలాపలకుచి	128-00	182-00
పెసర్లు	172-00	174-00
ఆముదాలు	105-00	110-00
ప్రత్తిగింజలు	68-00	70-00
పెద్దకందిపప్పు	111-00	115-00
చిన్నకందిపప్పు	100-00	104-00
మినప పప్పు	95-00	108-00
పెసరపప్పు	115-00	119-00
సెనగపప్పు	110-00	112-00
ధనియాలు	180-00	215-00
చింతపండుగింజలు	110-00	120-00
నూనె (10కిలోలు)		32-25

బొంబాయి మార్కెట్

మంగళవారం, 28-12-1965

వెండి రెడి	819-00
లవంగాలు	405-00
పుదీన	92-00
పాదగనం	9800
కర్పూరం	27-00
మిరియాలు	204-00
కొబ్బరి నూనె	52-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	75-00
నిజాం	76-00
కోకనాడలో రెడి	78-00
అవిసె చిన్నవి	61-50
అవిసె నూనె రెడి	27-75
ఆముదాలు (మద్రాస్)	49-75
ఆముదాలు పెద్దవి	48-75
వేరుసెనగ నూనె	82-20
అవిసె పెద్దవి రెడి	68-50
ఆముదం (మొదటి)	24-00
ఆముదం (రెండవ)	21-25

బచ్చు వీరన్న భౌతిక కాయానికి అంత్యక్రియలు

సికిందరాబాద్, డిసెంబర్ 28

బచ్చువీరన్న భౌతిక కాయానికి నేటి ఉదయం ఇక్కడ అంత్యక్రియలు జరిగినాయి. కార్మిక-రవాణాశాఖ మంత్రి శ్రీ బి.వి గురుమూర్తి తండ్రి, బచ్చు వీరన్న. సికిందరాబాద్ నగరంలోని పలువురు వర్తక ప్రముఖులు, నేటి ఉదయం వీరన్న భౌతిక కాయాన్ని తులిపారి దర్శించి శ్రద్ధాంజలి సమర్పించారు

రాష్ట్రప్రభుత్వ మంత్రులు, వివిధ శాఖాధికారులు, కార్పొరేషన్ సభ్యులు మేయరు శ్రీమతి సరోజినీదేవి శవవాహనంవెంట స్మశాన వాటికవరకు వెళ్ళారు. మార్గమధ్యం పలు చోట్ల పుష్పమాలలు సమర్పించారు.

బులియన్ మార్కెటు, నగరంలోని టోకు చిల్లర వర్తకవ్యాపార సంస్థలు. ఆయన సంస్మరణార్థం నేడు మూసివేశారు.

రెవిన్యూ మంత్రి శ్రీరామచంద్రారెడ్డి సోమవారం నాడు జుబిలీహాల్‌లో పట్టణాభివృద్ధి వ్యవహారాల వార్షిక సమావేశాన్ని ప్రారంభించినప్పటి దృశ్యం.

యూనివర్సిటీల స్థాయి కాపాడటానికి హుకుంసింగ్ సూచన

భువనేశ్వర్, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

యూనివర్సిటీలలో ఉన్నత ప్రమాణాలను కాపాడడానికై, యూనివర్సిటీలకు డిప్యూట్ చేయడానికి వీలుగా అనుభవం గల అధ్యాపకుల బృందాన్ని ఏర్పాటు చెయ్యాలని లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగ్ నిన్న ఇక్కడ సూచించారు

ఒరిస్సా వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా సూచించారు

యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ ఆధ్వర్యంలో యీ విధమైన బృందాన్ని ఏర్పాటుచేయాలని. ఈ బృందంలోని అధ్యాపకులకు ఎక్కువ వేతనాలు ఇవ్వవచ్చునని ఆయన అన్నారు. యూనివర్సిటిలలో నిర్ణీతకాలంపాటు పనిచేయడానికి ఏర్పాటుచేసే యీ బృందంలో ఉద్యోగ విరమణ చేసిన అధ్యాపకులను కూడా తీసుకోవచ్చునని ఆయన అన్నారు ఆయా పాఠ్యాంశాలలో విశేష పరిజ్ఞానంగల అధ్యాపకుల సేవలను వినియోగించుకోవడానికి ఇది ఉపకరించగలదని ఆయన అన్నారు.

సిద్దిపేటలో గోల్డ్‌బాండ్ల పథకం ప్రచారం

సంగారెడ్డి డిసెంబర్ 28

ఇటీవల సిద్దిపేట గీతా సమాజం హాలులో ఒక బహిరంగసభ జరిగింది. గోల్డ్ బాండ్ పథకం ప్రచారం కోసం ఏర్పాటయిన ఈ సభకు శ్రీ పి వి. రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు సుమారు నాలుగువేలమంది ప్రజలు హాజరైనారు.

సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర కార్మిక సమాచార శాఖలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి గోల్డ్ బాండ్లలో మదుపు పెట్టవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

శ్రీ అయిరేని లింగయ్య శ్రీ భాజా మొయినుద్దీన్ కూడా ప్రసంగించారు. మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ వి. మల్లారెడ్డి, శ్రీ పెంకటేశం, శ్రీ వేమగంటి నరసింహారావు ప్రభృతులు పాల్గొన్నారు.

జిల్లా ప్రచారశాఖ చలనచిత్ర ప్రదర్శనం ఏర్పాటు చేసింది.

ప్రజలనుండి సేకరించిన 2500 గ్రాముల బంగారాన్ని శ్రీ పి వి రాజేశ్వరరావు మంత్రికి సమర్పించారు.

మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం అనంతయ్య వందన సమర్పణచేశారు

రాయలసీమ యువజన కాంగ్రెస్ సభలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28

రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాయలసీమ ప్రాంతీయ సభలు జనవరి 7, 8 తేదీలందు కడపలో జరుగుతాయని కార్యదర్శి శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి ప్రకటించారు. సభను శ్రీ సి జాలి రెడ్డి ప్రారంభిస్తారు. కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు. మంత్రులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ చెంచు రామనాయుడు, శ్రీ టి రామచంద్రులు కూడా సభలో మాట్లాడతారని కార్యదర్శి తెలియజేశారు.

ఆహారసమస్య పరిష్కారానికి ప్రజాసోషలిస్టు పార్టీ దశసూత్ర కార్యక్రమం

బొంబాయి డిసెంబరు 28 (పిటిఐ)

దేశం ఎదుర్కొంటున్న ఆహార సమస్యను పరిష్కరించడానికి ప్రజాసోషలిస్టుపార్టీ అష్టమ వార్షిక మహాసభ పది అంశాలతోకూడిన ఒక కార్యక్రమాన్ని నేడు రూపొందించింది.

నేడుఇక్కడజరిగిన పి.యస్ పి.వార్షిక మహాసభ రెండవరోజు సమావేశం ఆమోదించిన తీర్మానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనను బలపరచే స్వప్రయోజన పరులతో డ్వాటు కోల్పోవలసివస్తుందేమోనన్న భీతితో, ధాన్యం సేకరణకు రేషనింగు అమలుకు, ధాన్యం నిల్వలు సమృద్ధిగా నిల్వచేయడానికి అవసరమైన చర్యలు గైకొనవలసినంత పదేపదేసిన హెచ్చరికలను పెడచెవిని పెట్టిందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. నేడు దేశం ఎదుర్కొంటున్న ఆహారసమస్యకు ప్రభుత్వానిదే బాధ్యత అని తీర్మానం తెలిపింది.

సమావేశంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేది తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పి.ఎస్ పి. సూచించిన 10 అంశాల కార్యక్రమాన్ని ఆమోదించడానికి ప్రభుత్వం ఇష్టపడకపోతే ప్రభుత్వానికి కదలికతీసుకురావడానికై పార్టీ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించగలదన్నారు. ప్రజా సోషలిస్టు పార్టీ ప్రారంభించ సంకల్పించిన ఉద్యమం వివరాలను వచ్చే పార్టీ సమావేశం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. జాయింట్ కౌన్సిల్ చర్చలలో కాశ్మీర్ సమస్య పట్ల ఎలాంటి మెతకదనం చూపినా భారత ప్రజలు సహించరని పి. ఎస్. పి అష్టమ వార్షిక మహాసభ ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది

దేశరాజకీయ పరిస్థితిపై పార్టీ మహాసభ ఆమోదించిన తీర్మానం భారతదేశంతో పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలను ప్రస్తావించి పాకిస్థాన్ నుండి వైదొలగిన మక్ మొహన్ రేఖను గుర్తించే వరకు, పాకిస్థాన్ భారత దేశంలో కాశ్మీర్ విలీనీకరణను ఆమోదించేవరకు ప్రస్తుత ఉద్రిక్త వాతావరణం కొనసాగగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సమావేశంలో ఈ తీర్మానాన్ని శ్రీ త్రిలోక్ సింగ్ ప్రతిపాదించగా శ్రీ పాచ్. వి. రామయ్య బలపర్చారు

గ్రంథాలయ హాలుకు శ్రీమతి సరోజినిదేవి శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, డిసెంబర్ 28

"అన్ని ప్రజాస్వామిక దేశాలలోను నాయకత్వం, పటిష్ఠమైన విద్యా విజ్ఞానాల పునాదులపైన రూపొంది ప్రజాస్వామిక దేశాల నాయకులందరు విద్యావంతులు, గొప్ప మేధావులు సమర్థతతో పరిపాలనను నిర్వహించగలవారు వివేకవంతులై. స్వర్గీయ కెన్నెడీ ఉదయపు భోజనంచేయడానికి పూర్వం 20 పత్రికలు చదవడం అలవాటు" అని మేయర్ శ్రీమతి సరోజినిదేవి సికిందరాబాద్‌లోని కొత్తపోయిగూడలో గ్రంథాలయ హాల్‌కు క్రిందటి ఆదివారంనాడు శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

జాతీయ కాటి తలిస్తే, దైవమొకటితలంచినట్టు, గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన జరపవలసిన కార్మికరవాణా మంత్రి శ్రీ గురుమూర్తి ఆయన తండ్రికి అస్వస్థతగా ఉన్నందున రాలేకపోయినారు. కార్పొరేషన్ మేయర్ శ్రీమతి సరోజినిదేవి సభకు అధ్యక్షత వహించి, శంకుస్థాపన చేశారు.

ప్రజల ప్రయోజనార్థం, హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలో మున్సిపల్ కార్పొరేషన్ గ్రంథాలయాలు ప్రారంభించడంద్వారా గణనీయమైన కృషిచేస్తుంది

వార్డు కౌన్సిలర్ శ్రీ. ఎం. బి. కుమారు తన నియోజకవర్గంలోని ప్రజలకు సౌకర్యాలు కల్పించడంవల్ల శ్రద్ధ వహించాలి సత్ఫలితాలు సాధించగలిగినందుకు శ్రీమతి సరోజినిదేవి ఆయనను అభినందించారు. గ్రంథాలయ హాల్, కమ్యూనిటీ హాల్ గాకూడా ఉపయోగపడగలదని ఆమె చెప్పారు.

శ్రీమతి సరోజినిదేవి ఉపన్యాసం ముగిస్తూ బోయిగూడ ప్రాంతంలోని యువకులు తమ విశ్రాంతి సమయాన్ని గ్రంథాలయంలో పుస్తక పఠనంలో గడిపి ప్రయోజనం పొందగలరనే ఆశాభావం వ్యక్తం చేశారు.

వార్డు కౌన్సిల్ సభ్యుడు శ్రీ కుమార్ మేయర్‌కు స్వాగతం చెపుతూ కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలైన బోయిగూడ మొదలైన ప్రదేశాలలో పార్కులు డ్రెయినేజి సౌకర్యాలు లేనందుకు విచారం వెలిబుచ్చారు.

సికిందరాబాద్ డివిజన్ అడిషనల్ కమిషనర్ శ్రీ ధరంరాజ్ మాధుర్, ఈ సందర్భంలో సభకు అధ్యక్షత వహించారు. గత రెండు రోజుల నుండి మంజీర నది నుండి నీటి సరఫరా జరుగుతున్నందువల్ల ఇకమీదట నీటి యెద్దడి వుండదని చెప్పారు. పైపు లైనులకు కొత్తగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం 50 లక్షలు రూపాయలు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు 8 లక్షలు రూపాయలు వెచ్చించినట్టు ఆయన వెల్లడించారు 14 లక్షలు రూపాయలు వ్యయంతో నిర్మించే గ్రంథాలయ హాలు త్వరలో పూర్తికాగలదని ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో విద్యార్థిగృహాల నిర్మాణానికి గ్రాంట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 28

విశ్వవిద్యాలయాలలో విద్యార్థి గృహాలు నిర్మించేందుకు విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం రాజస్థాన్, ఇండోర్ విశ్వవిద్యాలయాలకూ ఎస్.వి. పిద్యా పీఠానికి చెరొక లక్ష రూపాయలు బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి రూ 94 000 లు గ్రాంటుగా ఇచ్చింది. ఇటువంటి విద్యార్థి గృహాల నిర్మాణానికి సంబంధించి తిరాజీ కర్నాటక్, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు పంపిన స్థానాభికలకూ అంచనాలకూ సంఘం ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించిన పథకం 1964 సెప్టెంబరులో ప్రారంభించారు. అప్పటినుంచి ఇప్పటివరకు మొత్తం 31 విశ్వవిద్యాలయాలు విద్యార్థి గృహాలు నిర్మించడానికి పూనుకొన్నాయి.

అంతిదగ్గర ప్రాంతంగా చదువుకోడానికి అవకాశం లేని విద్యార్థులు విశ్వవిద్యాలయ లోఅభివృద్ధికాతమైనవాతావరణంలో హాయిగా చదువుకోడానికి వీలు కల్పించేందుకుగాను ఇటువంటి మందిరాలు నిర్మించడానికి విశ్వవిద్యాలయగ్రాంట్ల సంఘం ఈ పథకం ప్రారంభించింది. ఇటువంటి మందిరాలలో ఒకేసారి వందమంది విద్యార్థులు కూర్చుని నిశ్చింతగా చదువుకోడానికి అవకాశం ఉంటుంది. ఇటువంటి ప్రతి విద్యార్థి గృహాలలోనూ కనీసం 6000 పుస్తకాలు సేకరించి ఒక గ్రంథాలయం ఏర్పాటు చేస్తారు.

సర్టిఫికెట్ల నకళ్ళపై సంతకాలు: నిబంధనల సడలింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు డిసెంబరు 27

ప్రభుత్వోద్యోగాలకు దరఖాస్తులు పంపుకొనే అభ్యర్థులు తమ దరఖాస్తులతో జతపరచవలసిన సర్టిఫికెట్లనకళ్ళను పార్లమెంటు సభ్యులు లేదా శాసన సభ్యుల వద్ద సంతకాలు చేయించి పంపవచ్చునని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది

సర్టిఫికెట్ల నకళ్ళపై గెజిటెడ్ ఆఫీసర్ సంతకం తీసుకొనడంలో అభ్యర్థులు ఎదుర్కొంటున్న చిక్కులను తొలగించే ఉద్దేశంతో ప్రభుత్వం పై విధంగా ఉత్తరువు చేసింది.

కడప జర్నలిస్టులు మదనపల్లి ఋయ ఆసుపత్రి సందర్శన

మదనపల్లి, డిసెంబర్, 28

కడపజిల్లా జర్నలిస్టుల బృందం ఇటీవల డిసెంబర్ 22వ తేదీన ఆరోగ్య నగరంలో యూనియన్ మిషన్ ఋయ చికిత్సా కేంద్రాన్ని సందర్శించారు. సూపరింటెండెంటీ డాక్టర్ కె. టి. తెమూరియన్, డాక్టర్ ముత్తయ్య ఈ బృందానికి స్వాగతంచెప్పి, వార్డులన్నీ తిప్పి చూపించారు.

ఋయ పరిశోధనాకేంద్రంగా ఆరోగ్య నగరాన్ని ఎన్నికచేశారని, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్. మెడిసిన్, యూనిసెఫ్ నుండి దీనికి ఆర్థికసహాయం లభిస్తుందని డాక్టర్ ముత్తయ్య తెలియజేశారు.

ఈ చికిత్సా కేంద్రాన్ని 1915 సంవత్సరంలో 109 మంచాలతో ప్రారంభించారు. ఇప్పుడు ఇందులో 420 మంచాలున్నాయి. ఇందులో కడప చిత్తూరు జిల్లాల వైద్య శాఖాధికారులు ఉపయోగించుకోవడానికి 40 మంచాలు కేటాయించారు

1963-64లో మొత్తం 1188మందిని ఈ చికిత్సాలయంలో చేర్చు కొన్నారు ఇందులో 46 మంది బాలబాలికలు 43 గురు తిరిగి చికిత్సకు వచ్చినవారు ఇందులో 77 87 శాతం కేసులలో మంచి ఫలితాలు సాధించడం జరిగింది 20 8 శాతం కేసులను వ్యాధి నివారణ జరిగినందున విడుదల చేశారు. 7.6 శాతం కేసులలో స్థిరమైన ఫలితాలు సాధించారు. 29 4 శాతం కేసులలో చాలా మెరుగు కనిపించింది.

చిన్న చిన్న ఆపరేషన్లకు తోడు వివిధ రకాలైన పెద్ద ఆపరేషన్లు 158 జరిగాయి. ఈ శస్త్ర చికిత్సలకు ఆప్టిజన్ టైట్రిక్స్ ఆక్సైడ్, వాక్యూమ్ పైప్ లైన్లు ఉండడం చాలా తోడ్పడ్డది.

చికిత్సాలయంలో చేరిన రోగులు 741 మందిలో 64 మంది 65 ఏళ్ళ వయస్సుగల స్త్రీ పురుషులున్నారు. ఇందులో 572 మందిహిందువులు 69 గురు ముస్లింలు, 99 మంది క్రైస్తవులు, 7 గురు బౌద్ధులు. ఈ బౌద్ధులలో 5గురు టిబెటన్లు, ఒకడు బర్మా జాతీయుడు, ఒకడు నేపాల్ దేశస్థుడు

ఈ చికిత్సాలయంలో రాష్ట్రంలోని 12 జిల్లాల వారు చికిత్సకై చేరారు. కడప జిల్లా నుంచి 129 మంది అనంతపూర్ జిల్లా నుంచి 119 మంది వచ్చారు

వ్యాధి వ్యాప్తి గురించి వివరిస్తూ 7 2 శాతం స్వల్పంగా ఋయ సోకిన వారు, 22.6 శాతం మామూలు వ్యాధి పీడితులు, 70.2 శాతం తీవ్ర వ్యాధిగ్రస్తులు అని డాక్టర్ ముత్తయ్య చెప్పారు

ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్మును సకాలంలో అందజేయడం లేదనీ ఈ విషయంలో జరుగుతున్న జాప్యం వల్ల ఎన్నో ఆటంకాలు ఏర్పడుతున్నాయనీ ఆయన వివరించారు

ఈ చికిత్సాలయం ఏటా 12 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నది ప్రభుత్వం ఇచ్చే 75 వేల రూపాయలు ఇందులో 10 శాతం మాత్రమే. ప్రతి సంవత్సరం ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్ము సకాలంలో అందేవిధంగా జరగాలని ఆయన కోరారు.

చెలామణీలో లేని నాణెముల విక్రయ సౌకర్యం

న్యూఢిల్లి డిసెంబర్ 28

చెలామణీనుండి తీసివేసిన నాణాలతో సహా, వేర్వేరు విలువగల నాణాలను ఇప్పుడు స్వేచ్ఛగా ఎగుమతి చేయవచ్చును.

విదేశాలకు ఎగుమతి చేయటానికి వీటిని ఈ క్రింద వివరించిన రేట్ల ప్రకారం, ఖరీదుచేయవచ్చును.

1. నెహ్రూ నమూనాలు; బంగీలో సహా ఒక్కొక్కటి రూ. 15 లు చొప్పున (ప్యాకింగ్ హాట్టెటి అదనం.)

ఉత్పత్తి ఖర్చు ఇతర ఖర్చుల కింద మాటికి 50 పంతుల చొప్పున తీసుకొని ఇతర నాణాలను విక్రయించవచ్చును.

2. చెలామణి నుంచి తీసివేసిన నాణాలు: అసలు ఖరీదుకుతోడు మాటికి 50 పంతుల ధరకూ లేదా అసలు విలువకు తోడుగా మాటికి 50 పంతుల ధరకూ (ఏది ఎక్కువైతే అది) విక్రయించవచ్చును.

3. ప్రస్తుతం అమలులో వున్న నాణాలు: వాటి అసలు విలువకు అవి విక్రయించబడుతాయి.

భాస్కర్ కుటినుండి పాకిస్తానీయులను తరలించటానికి చర్యలు

గౌహతి, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

ఇటీవల పాకిస్తానీయులు బలవంతంగా ఆక్రమించుకొన్న భాస్కర్ కుటిగ్రామం నుండి. వారిని తరిమి వేయవలసిందిగా సరిహద్దు రక్షణ దళాలకు ఉత్తరువులు ఇచ్చామని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న ఇక్కడ చెప్పారు.

సరిహద్దు ప్రాంతాలలోని శత్రుసాల్ ధుబ్రి ప్రదేశాలను పర్యటించి శ్రీ చాలిహా నిన్న ఇక్కడకు వచ్చారు. ఆ ప్రాంతాలు ఇంతకు ముందు పాకిస్తానీయుల చాటులకు గురియైనాయి.

భాస్కర్ కుటి గ్రామం ధుబ్రి డివిజన్‌లో గోకల్ గంజీ వద్ద ఉన్నది. అందులో 9 కుటుంబాలు మాత్రమే నివసిస్తున్నాయి. ఒక అర్ధరాత్రి పాకిస్తానీయులు భాస్కర్ కుటి గ్రామంలో ప్రవేశించి, అక్కడ నివసిస్తున్న వారిని బలవంతంగా తరిమివేసి, ఆ గ్రామాన్ని తాము ఆక్రమించుకొన్నారు.

వినియోగదార్ల సహకార సంఘాల పురోభివృద్ధి

న్యూఢిల్లీ డిసెంబర్ 28

కేంద్ర పథకం క్రింద నెలకొల్పబడిన వాడకందార్ల సహకార సంఘాల భవిష్యత్తు బాధ్యతలు పెరుగుతున్నాయనీ సంఘాలపట్ల ప్రజల విశ్వాస విధేయతలపైనా ఆధారపడివున్నదనీ ఈ సంఘాల నిర్వహణ సామర్థ్యం పెంపొందించడానికి అవకాశం వున్నా, సంఘాలపట్ల సభ్యుల విధేయత వుండవలసిన మేరకు పరిపూర్ణంగా లేదనీ ప్రణాళికా రచన సంఘం తాలూకు కార్యక్రమాల సమీక్షా సంఘం రూపొందించిన తాత్కాలిక నివేదికలో చెప్పడం జరిగింది.

ఈ సహకార స్టోర్సుల వ్యవస్థీకరణ నిర్వహణ 1963 లో కంటె 1964 లో శతవిధాల మెరుగయినవనీ సభ్యత్వం, పెట్టుబడి వ్యాపారం 1964 లో చెప్పుకోదగినంతగా పెంపొందినా వాటా మూలధనం, పరపతి సౌమ్ముకోసం పరాధీనత్వం పైనే ఎక్కువగా ఆధారపడడం జరిగినదనీ యీ నివేదికలో పేర్కొనబడింది

నిర్వహణ పెట్టుబడి వ్యాపారం 1964 లో బాగా విస్తరించామనీ అయినప్పటికీ నిర్వహణకు అవసరమైన ధనం, సత్వరాగతమైన ఋణ సహాయక సంఘాల తోడ్పాటూ కొరతగా వుండడం వల్ల ఈ సంఘాలు విస్తారకాల వ్యాపారం సాగించడానికి వీల్లేక పోయినదనీ కూడ ఈ నివేదికలో తెలియచేశారు. 1964 లో జరిగిన సహకార సంఘాల రిజిస్ట్రార్ల మహావేశం సిఫారుసుల ఫలితంగా వాడకందార్ల సహకార సంఘాల కార్యకలాపాల మదింపునకు సమీక్షా సంఘం పునఃప్రకటించింది. పేరుకు ఇది మధ్యంతర నివేదిక అయినా యిందులోని సమాచారం సమగ్రమైనదనీ యిందులో ఎట్టి మార్పులు వుండబోవనీ మాచించబడింది.

వాడకందార్ల సహకార సంఘాల వ్యవస్థీకరణ వ్యాపార నిర్వహణ సభ్యుల పోషకత్వం, వారి అభిప్రాయాలు అని నాల్గు భాగాలక్రింద యీ నివేదిక విభజించబడింది. తొలి అధ్యాయంలో అనుసరించిన విధానం స్టోర్సులఎన్నికలకు సంబంధించిన వివరాలు యివ్వబడ్డాయి. వాడకందార్ల హోల్ సేల్ సహకార స్టోర్సు, ప్రాథమిక స్టోర్సుల సభ్యత్వం పెరుగుదల, హోల్ సేల్ స్టోర్సుల వాటా మూలధనం, నిర్వహణ పెట్టుబడులకు సంబంధించిన వివరాలు రాష్ట్రాల వారీగా యిచ్చే సమగ్రమైన 14 జాబితాలు దీనికి జతపరచబడ్డాయి.

సంవత్సరం మధ్యలో సగానికిపైగా స్టోర్సుల విషయంలోనూ, 1964 ఆఖరుకు సూటికి 28 పంతుల స్టోర్సుల విషయంలోనూ, వాటా మూలధనం యావత్తు ప్రభుత్వంచేతనే సమకూర్చబడిందనీ ప్రభుత్వ ఋణ సహాయం తీసుకుండా పనిచేయజాలమని మూడు స్టోర్సులు మినహాగా మిగిలినవన్నీ తెలియచేశాయనీ మద్రాసులోనిస్టోర్సు మినహాగా, 25 హోల్ సేల్ స్టోర్సులూ 1963 జూలైనుంచి అంటే పాలకుర్రు. 25 లక్షల విలువగల సరుకును కొరకు చేశాయని యీ నివేదికలో తెలియజేయబడింది.

ప్రాథమిక స్టోర్సు వాటాధనాలన్నీ టిని కలుపుకుని వెలకు 18 600 రూపాయల సరుకును అమ్మకం చేశాయనీ సాలుకు సుమారు 1 6 లక్షల రూపాయల విలువగల సరుకుల అమ్మకం జరిగినదనికూడ తెలియజేయ బడింది. 1964 మొదట్లో అమ్మకం బాగా పెరిగింది.

దాదాపుగా ఈ స్టోర్సులన్నీ తాము సరుకులు కొన్న ఖరీదుపైన పప్పులు సుగంధ ద్రవ్యాలు మినహాగా, మామూలు సూటికి 2 పంతులు ఎక్కువ వసూలు చేసేవనీ, గోధుమ బియ్యం, వనస్పతి, బట్టల సబ్బు, విషయంలో అమ్మకం ధరలు మార్కెటు ధరలను మించి ఎన్నడూ లేవనీ, కొన్ని సందర్భాలలో తక్కువ వుండేవనీ కూడ ఈ నివేదికలో పేర్కొన్నారు

ఈ స్టోర్సులు విక్రయించే బియ్యం, గోధుమ, పప్పు నాణ్యం మెరుగుగా వుండడమేగాక అమ్మకం ధర కొంతమేర తక్కువ వుండేదని కూడ ఈ నివేదికలో తెలియచేశారు. ఆ స్టోర్సులలోని పని వారు కొనుగోలుదార

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనపట్ల చెన్నారెడ్డి ఆశాభావం

విజయవాడ, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

విశాఖపట్టణంలో త్వరలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పబడగలదని తాను ఆశిస్తున్నట్టు ఆర్థిక, పరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

ఇందుకు భిన్నంగా కొన్ని వార్తా పత్రికలలో వెలువడిన ఊహాగానాలు, నిరాధారమైనవని, దురుద్దేశంతో సృష్టించిన కట్టుకథలని డాక్టర్ చెన్నారెడ్డి, లయన్స్ క్లబ్ తృతీయప్రాంతీయ సమావేశం ప్రారంభిస్తూ వక్కాణించారు ఇక్కడ ఈ సమావేశం రెండు రోజుల పాటు జరుగుతుంది.

దేశంలో ప్రస్తుతం ఆహార రంగంలో నెలకొన్న తీవ్రపరిస్థితిని గురించి డాక్టర్ చెన్నారెడ్డి ప్రస్తావిస్తూ ఆహారరంగంలో స్వయం సమృద్ధి సాధించటానికి వ్యవసాయోత్పత్తుల అభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధవహించడం మిక్కిలి అవసరమని చెప్పారు.

వాణిజ్యపంటలు వ్యవసాయరంగానికి 0.3 శాతంమాత్రమే కేటాయించినందుకు ఆయన విచారం వెలిబుచ్చారు. వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి చేయడానికి, రైతులకు ఎక్కువ సహాయం చేయడం అవసరమని ఆయన సూచించారు.

వ్యవసాయ రంగంలో పంజాబ్ సాధించిన అభివృద్ధికి డాక్టర్ చెన్నారెడ్డి సంతృప్తిని వెల్లడిస్తూ, రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, శ్రేష్ఠమైన విత్తనాలు పంపిణీ చేయడంవల్ల, ఈ రాష్ట్రంలో సాలుసరి తలసరిసగటు రాబడి ఆరువందల రూపాయలకు పెరిగిందని చెప్పారు.

గోయల్ లొంగుబాటు

బొంబాయి, డిసెంబర్ 27

బిల్ట్జ్-భాక్రే పరువునష్టం కేసుపై న్యాయం వ్రాసినందుకు కోర్టు ధిక్కార నేరంక్రింద నెలరోజుల విడిపైలు రుశిక వెయ్యిరూపాయల జరిమానా విధించబడిన "వెయిస్ట్రిమ్" వారపత్రిక సంపాదకుడు డి.ఆర్. గోయల్ నేడుమద్రాసు షెరీఫ్ కు లొంగిపోయారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై మాలవియా తీవ్ర విమర్శ

గురుదాస్‌పూర్ డిసెంబర్ 28

కేంద్ర ప్రభుత్వం సామ్యవాద లక్ష్యసాధనకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చిందని, మాజీ కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవియా మొన్న ఇక్కడ తీవ్రంగా విమర్శించారు.

ఇక్కడి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, అధికవన్నుల ద్వారా సేకరింపబడుతున్న ధనం, తిరిగి మరో రూపంలో సామ్రాజ్యవేత్తల వద్దకు వెళుతుందని శ్రీ మాలవియా అన్నారు. ఇప్పుడు దేశ పరిపాలన పారిశ్రామికవేత్తల చేతుల్లోకి వెళ్ళుకొందని ఆయన చెప్పారు.

నిత్యవసరవస్తువుల ధరలను తగ్గించడంలో న్యాయంకులను అవలంబించాలని శ్రీ మాలవియా సూచించారు.

జైపూర్ లో జరిగే కాంగ్రెస్ మహాసభలకు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై, మన హక్కుల సమాజ నిర్మాణానికి కృషి చేయాలని శ్రీ మాలవియా ఉద్బోధించారు.

ఇతర దేశాలనుండి ఆహార ధాన్యాలను యాచించటం సిగ్గుచేటని శ్రీ మాలవియా అన్నారు బిహార్ కుటుంబం వారు వ్యవసాయ క్షేత్రం నెలకొల్పటానికి పరిశ్రమించినందుకు పంజాబ్ ప్రభుత్వాన్ని శ్రీ మాలవియా ఖండించారు. పంజాబ్ ప్రభుత్వ చర్యకు నిరసనగా ఎవరైనా సత్యాగ్రహంచేస్తేకూడుకూడాఅందులో చేరుతామని శ్రీ మాలవియా చెప్పారు. ప్రస్తుత ఐ.ఎ.ఎస్ ఐ.సి.ఎస్ ఉద్యోగులందరూ, ప్రభుత్వాన్ని పెడత్రోవలో పెట్టటానికి ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ రంగ పరిశ్రమలలోని ఉన్నతాధికారులంతా సామ్రాజ్యవాదానికి కానిసలని శ్రీ మాలవియా అన్నారు.

లారీ క్రింద పడి విద్యార్థి మరణం

రాజమహేంద్రవరం డిసెంబర్ 28 (పి. టి. ఐ)

నిన్న ఇక్కడ ఒక లారీ క్రింద పడి 15 ఏళ్ళ విద్యార్థి మరణించాడు. మరొకరికి గాయాలు తగిలాయి.

ఇరాక్‌కు ఇరాన్ హెచ్చరిక

టెహరాన్, డిసెంబర్ 28 (రాయిటర్)

తమ దేశంపై దాడి జరిపితే ఎదురుదెబ్బ తీస్తామని ఇరాక్‌ను ఇరాన్ నిన్న హెచ్చరించినది.

ఇరాన్ ప్రదర్శిస్తున్న "స్నేహసుహృద్భావ" పూర్వక వైఖరిని ఇరాక్ అలుసుగా తీసుకుంటే సహించేది లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఆరం అన్నారు.

ఇరాన్ సరిహద్దు గ్రామాలపైఇరాక్ దాడులు జరుపడంపై సెనేట్ లో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

జవుళిమిల్లుల మూసివేత దేశద్రోహ చర్య అని నందా ప్రకటన

బిలాయ్, డిసెంబర్ 28 (పి. టి. ఐ)

జవుళి మిల్లుల యజమానులు మిల్లులను మూసివేయడాన్ని సంఘవిద్రోహ చర్యగా కేంద్ర హోంమంత్రి గుల్జారీలాల్ నందా నేడు ఇక్కడ అభివర్ణించారు. పరిస్థితిని ప్రభుత్వం గమనిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

నేడు ఇక్కడ జరిగిన ఐ. ఎన్. టి. యు. సి. ముగింపు సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ నందా ప్రసంగిస్తూ జవుళి మిల్లుల మూసివేతకు యంత్రాలు పనిచేయడం లేదన్న కారణం చెప్పరాదన్నారు. యంత్రాలు చెడిపోవడం వల్లనే మిల్లులు మూసివేయవలసివస్తే ఆ యంత్రాలను బాగుచేయించి వాటిని అమర్చవలసిన బాధ్యత యజమానుల మీద వున్నదన్నారు. కొన్ని ట్రేడ్ యూనియన్ సంస్థలు ఈ నెల 29న జరుపనుకల్పించిన సమ్మెలో పాల్గొనవద్దని శ్రీ నందా మహారాష్ట్రలోని జవుళి కార్మికులకు విజ్ఞప్తి చేసారు. సమ్మెలకు,ఆందోళనకు ఇది సమయం కాదన్నారాయన.

మహారాష్ట్రలో ఈనెల 29న జరుగనున్న జవుళి కార్మిక సమ్మెలో పాల్గొనవలసిందని బొంబాయిలోని కొన్ని కార్మిక సంఘాలు కార్మికులకు చేసిన విజ్ఞప్తిని బాధ్యతారహితమైన చర్యగా పేర్కొంటూ దానిని ఖండిస్తూ ఐ. ఎన్. టి. యు. సి. మహాసభ ఒక తీర్మానం చేసింది.

రాష్ట్రంలో సిమెంటు ఫ్యాక్టరీ స్థాపనకు ఇచ్చినలైసెన్సు రద్దు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 27

ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి, మద్రాస్‌లోని ఒక సంస్థకు తొమ్మిది సంవత్సరాలక్రితం మంజూరుచేసిన లైసెన్సును కేంద్ర ప్రభుత్వం రద్దుచేసినట్టు తెలుస్తోంది

మద్రాస్‌లోని ఇండియా సిమెంట్సు లిమిటెడ్ కంపెనికి 1956లో లైసెన్సు మంజూరైంది.

తూర్పుగోదావరి జిల్లాలోని సర్వారాయ షుగర్స్ (లిమిటెడ్) సంస్థ ప్రతిరోజు గానుగవేసే ప్రమాణాని 500 టన్నులు పెంచడానికి కేంద్రప్రభుత్వం అనుమతించింది.

బాలిదీవులలో వాస్తవిక పరిస్థితి పరిశీలనకు ప్రతినిధివర్గం ఏర్పాటు

చైనీయులను హింసిస్తున్నారనే ఆరోపణపై సుకర్నో చర్య

జకార్తా, డిసెంబర్ 28 (రాయిటర్)

బాలిదీవిలో చైనా జాతీయులపై హింసాత్మక చర్యలు జరుగుతున్నాయనే పెకింగ్ ఆరోపణను పురస్కరించుకొని అక్కడి పరిస్థితి పరిశీలించడానికి ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో తన ఒక ఉన్నతస్థాయి ప్రతినిధివర్గాన్ని పంపారు.

బాలికి గవర్నర్ గా ఉన్న ఒక కమ్యూనిస్టును బర్తరఫ్ చేసి డిప్యూటీ గవర్నర్ గా సైనికాధికారిని అధ్యక్షుడు నియమించినట్టునైనికవర్గాల ఒకటి తెలిపింది.

ఈనెల 29న వాల్తేరుకు పట్టాభిరామన్ రాక

హైదరాబాద్ డిసెంబర్ 27

కేంద్ర సమాచార, రేడియో శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ ఈ నెల 29 సాయంత్రం 4 గంటలకు విమానంలో విశాఖపట్టణం వెళ్ళి, 1966 జనవరి 2వ తేదీ వరకూ అక్కడ వుంటారు. ఈ నెల 30వ తేదీ ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రణాళికా గోష్ఠిలో శ్రీ పట్టాభిరామన్ ప్రసంగిస్తారు. డిసెంబరు 31న, విశ్వవిద్యాలయ విద్యార్థుల యూనియను శాలూకు జాతీయమండలి సమావేశంలో ప్రసంగిస్తారు. 1966 జనవరి 2న ఆదివారం మధ్యాహ్నం 1-15 గంటలకు మద్రాసు మెయిలులో బయలుదేరి మద్రాసు వెడతారు.

ఒరిస్సాలో మధ్యంతర ఎన్నికలు జరగవని అధికార పక్షమానం

భువనేశ్వరు డిసెంబరు 27 యు ఎన్.ఐ

1967వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జనరల్ ఎన్నికలతోపాటు ఒరిస్సా అసెంబ్లీకి ఎన్నికలు జరుపాలని తెలియచేస్తూ ఎలక్షన్ కమిషన్ నుండి ఒరిస్సా ప్రభుత్వానికి అధికారికంగా నేడు సమాచారం అందినది.

ఒరిస్సా ప్రభుత్వప్రతినిధి ఒకరు నేడిక్కడ పై విషయం వెల్లడించి, ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి పొడిగింపునకు పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదించడం జరుగుతుందని చెప్పారు.

నేడే మహారాష్ట్రలో జవుళి కార్మికులసమ్మె

బొంబాయి, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

మహారాష్ట్ర ప్రభుత్వం కార్మికవిధానానికి నిరసన ప్రకటిస్తూ తమ కోర్కెలను పరిష్కరించ కోరుతూ రాష్ట్రంలోని జవుళి కార్మికులు ఈనెల 29న లాంఛనప్రాయంగా ఒకరోజు సమ్మె చేస్తారని అసెంబ్లీలోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎ. పట్కర్ నేడు ఇక్కడ వెల్లడించారు.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా సమ్మె ప్రతిపాదనను విరమించవలసిందని రాష్ట్రకార్మికమంత్రి శ్రీ ఎస్. యం. టాకే గతవారంలో కార్మికులకు విజ్ఞప్తి చేసారు.

సంబూద్రిపాద్‌పై చర్య గైకొనాలని జనసంఘం నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 28

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సంబూద్రిపాద్ చేస్తున్న ప్రకటనలు దేశద్రోహకరంగా ఉన్నాయనీ ఆయనపైన, ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నవారిపైన చర్యలు తీసుకోవాలని జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

సుల్తాన్ బజార్ క్లాక్ టవర్ వద్ద జరిగిన బహిరంగసభలో ఆయనపై విజ్ఞప్తి చేసారు

మన దేశశ్రేయస్సు దృష్ట్యా మనం పక్కాని పాకిస్తాన్ ఉద్యమాన్ని, తూర్పు బెంగాల్ స్వాతంత్ర్యోద్యమాన్ని మనం బలపరచాలని ఆయన కోరారు. ఆసియాలో శాంతి సుస్థిరం కావడం కోసం టిబెట్ పూర్వపు ప్రతిష్ఠను తిరిగి పొందడం అత్యంత ఆవశ్యకమనికూడా ఆయన అన్నారు

సభకు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ బచ్‌రాజ్‌వ్యాస్ నేడుఉదయం నగరానికి వచ్చారు ఆయనకు కాచిగూడా రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం లభించినది. నగర జనసంఘ నాయకులు పలువురు శ్రీ వ్యాస్‌కు పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు.

1970నాటికి మద్యపానని షేధం అమలుకు పెక్కు రాష్ట్రాల అశక్తత

టేక్ చంద్ కమిటీ సిఫార్సులకు సూత్రప్రాయంగా అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (యు. ఎన్. ఐ)

మద్య నిషేధంపై టేక్ చంద్ కమిటీ చేసిన సిఫార్సులను పెక్కు రాష్ట్రాలు సూత్రప్రాయంగా ఆమోదించాయి. అయితే 1970 జనవరి 30వ తేదీనాటికల్లా మద్యనిషేధాన్ని అమలు పరచాలనే సిఫార్సులను అనుసరించడానికి వాటిలో దాదాపు అన్ని రాష్ట్రాలూ తమ అశక్తతతెలిపాయి

మద్యనిషేధాన్ని అమలు పరచడం వల్ల ఆదాయం కోల్పోవడమేకాక, అదనపు సిబ్బంది నియమకం మొదలైనవాటి వల్ల అధిక వ్యయమవుతుందని ఆ రాష్ట్రాలు వాదించాయి.

మద్యనిషేధాన్ని అమలు పరచడం వల్ల కోల్పోయే ఆదాయాన్ని అదనంగా అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వంభర్తీచేయాలనికొన్నిరాష్ట్రాలు సూచించగా, మద్యపానాసక్తిని ప్రజలు విడనాడేవరకూ ఈవిషయాన్ని వాయిదా వేయాలని మరికొన్ని రాష్ట్రాలు వాదించాయి.

పశ్చిమబెంగాల్, బిహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, మైసూర్, మద్రాస్, మహారాష్ట్ర, గుజరాత్, అస్సామ్ రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ అభిప్రాయాలు కేంద్రానికి తెలియజేశాయి.

సమితి పరిశీలకుడుగా కాశ్మీర్‌లో నిమ్మో కొనసాగే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (యు.యన్.ఐ)

కాశ్మీరులో ఐక్యరాజ్యసమితి శాలూకు పరిశీలకబృందం నాయకుడు జనరల్ రాబర్ట్ నిమ్మో మరొక అరువెలలపాటు ప్రస్తుత అధికారబాధ్యతలు నిర్వహించగలరని సమితి కేంద్ర కార్యాలయంనుండి ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తోంది

పాకిస్తాన్ రాజకీయ నాయకులు తమ పట్ల సరిగా వ్యవహరించనందువల్ల అధికార బాధ్యతలనుండి వెంటనే విముక్తి కలిగించాలని ప్రారంభంలో జనరల్ నిమ్మో కోరారు. సమితి పరిధాన కార్యదర్శి ఉ శాంతు మొదట ఈ అభ్యర్థనకు అంగీకరించారు. అటు తరువాత ఇండియా ఈ విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఆయన ఇక్కడ వుండడం మిక్కిలి అవసరమని సమితికి తెలిసింది.తన ప్రతిష్ఠకు ఎవ్వరూ భంగం కలిగించరనే హామీనిస్తే, సమితి పరిశీలకుడుగా కాశ్మీరులో వుండడానికి అభ్యంతరం లేదని జనరల్ నిమ్మో స్వయంగా సమితి ప్రధాన కార్యదర్శికి తెలియజేసినట్టు ఇప్పుడు తెలుస్తోంది.

గోదావరి బ్యారేజిపై రోడ్డువంతెన అవసరమే

కె. ఎల్. రావు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 28 (పిటిఐ)

గోదావరిపై ధవళేశ్వరంవద్దనిర్మించదలచిన బ్యారేజిపై రోడ్డువంతెన నిర్మాణానికీ, రాజమండ్రివద్ద రోడ్డు-రైలు వంతెన నిర్మాణానికిమధ్య పోటీ ఏమీ లేదన్న అభిప్రాయాన్ని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు వెలిబుచ్చారు.

అవసరాలకు తగిన అభివృద్ధికై కృషి

ఐ. ఎ. ఎస్., ఐ. ఎ. ఎఫ్. ఎస్. అధికారులకు కేంద్ర హోమ్‌మంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

జాతీయ అవసరాలు మనం సాధించిన విజయాలు ఈ రెంటికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించవలసిన బాధ్యత నిర్వహణకు ఐ.ఎ.ఎస్. ఐ.ఎ.యఫ్.ఎస్. అధికారులు అంకితం చేసుకోవాలని కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈరోజు శిక్షణపొందిన ఐ.ఎ.ఎస్ ఐ యఫ్.ఎస్ అభ్యర్థులనుఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

దేశ స్వాతంత్ర్యం సిద్ధించిన పెక్కు సంవత్సరాల తరువాత కూడా ప్రజానీకంలో అధిక సంఖ్యాకులకు శ్రేష్ఠమైన జీవితం అందుబాటులో లేనందుకు, రాజకీయ నాయకులతోబాటు ఐ. ఎ. ఎస్. ఐ.ఎ.యఫ్.ఎస్. మొదలైన సర్వీసులకు చెందిన అధికారులు కూడా నిందను పంచుకోవలసి వుంటుందని శ్రీ నందా చెప్పారు.

ముస్సూరిలోని నేషనల్ అకాడమి ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రస్తుతం శిక్షణను పొందుతున్న అభ్యర్థులను శ్రీ నందా కలుసుకొన్నారు.

అధ్యతన భావిలో, వివిధ రాష్ట్రాలలో అధికార పదవులను నిర్వహించనున్న అభ్యర్థులు జాతీయ దృక్పథాన్ని అలవరచుకోవడం మాత్రమే గాక, వ్యత్యాసాన్ని తొలగించవలసిన బాధ్యతను కూడా గుర్తించాలని శ్రీ నందా చెప్పారు. ఆయన ఈభావాన్ని విపులీకరిస్తూ దేశంలో లక్షలాది ప్రజలకు కనీస సౌకర్యాలుకూడా లేవని, వ్యత్యాయతమైన ప్రజాస్వామిక సమాజంలో ఇట్టి సౌకర్యాలు పొందడానికి వారు వాక్కుగలిగి ఉన్నారని చెప్పారు.

జనాభా పెరుగుదల, తదితర కారణాలవల్ల ఈ వ్యత్యాసం అధికమైందని ఇటీవలి సంవత్సరాలలో ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికి జరిగినకృషి చాలదని, అందువల్ల, ఈ బాధ్యతా నిర్వహణలో శ్రద్ధాలోపంగాని, శక్తిని వృథా పుచ్చటంగాని జరుగకూడదని హోమ్ మంత్రి హెచ్చరించారు.

ప్రజాస్వామ్యదేశంలో పెక్కు రాజకీయ పార్టీలుండడం వాంఛనీయమే. రాజకీయ ప్రయోజనాలు సాధించడానికి అట్టిపార్టీలు ప్రజలను పెడత్రోవన పెట్టడంవల్లకలిగే దుష్ఫలితాలను ప్రతి ఒక్కరు గుర్తించాలి.

ప్రజలలో నెలకొనిన అమాయకత్వం మొదలైన కారణాలవల్ల,వారిని పెడత్రోవన పెట్టడం సాధ్యమై, కుల,మత ప్రాతిపదికలపై ఓటర్ల లో విభజన ఏర్పడితే ప్రజాస్వామ్యానికి ముప్పుకలుగుతుంది.

"విశ్వాసం, నమ్మిక ప్రధానం ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయినవాడు, స్వల్ప ప్రయోజనాల నిమిత్తం వారు ఎక్కువ కృషి చేయరని" శ్రీ నందా పేర్కొంటూ, "పరిపాలనా యంత్రాంగం విజయవంతంగా కొనసాగడానికి మూలాధారమైన ప్రజా సహకారం లభించదని" చెప్పారు. దేశభద్రతత్త్వాన్ని రూపొందించడం భగ్నంచేయడం పరిపాలనా యంత్రాంగంపైన ఆధారపడి వుండడం యదార్థమని ఆయనఅన్నారు.

పరిపాలనా యంత్రాంగం పట్ల దేశంలో గోచరిస్తున్న అసంతృప్తిని గురించి శ్రీ నందా ప్రస్తావిస్తూ పరిపాలనా వ్యవహారాల నిర్వహణలో అర్హమైన వేగోద్ధృతి లేనందువల్ల, ప్రతిష్ఠంభన ఏర్పడినట్లు సామాన్య మానవుడు భావిస్తున్నాడని చెప్పారు.

పరిపాలనా యంత్రాంగంలో సాధువు, వేగోద్ధృతితోపాటు అధికారులలో సమర్థత, దక్షతకూడా మిక్కిలి అవసరమని హోమ్‌మంత్రి పక్కాణించారు.

గోస్వామి విమర్శ

(1వ పేజీ తరువాయి)

లలో, పదేలలో జరపాలనే ప్రతిపాదనను ఆయన పునరుద్ఘాటించారు.

పరిష్కరించని విషయాలు ఎక్కువగా పేరుకొనిపోయినాయని సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయంతో మేయర్ శ్రీమతి సరోజినీదేవి ఏకీభవించారు. కాంగ్రెసు సభ్యులు, పార్టీ నాయకుడు శ్రీ కె. వి. నరసింహారావు, డిప్యూటి మేయర్ శ్రీ రహమత్ అలి ప్రభృతులు కూడా ఇటువంటి అభిప్రాయాలే వెలిబుచ్చారు

ఎజండాలోని రెండవ అంశాన్ని మేయర్ పరిశీలనకు తీసుకొనివచ్చారు. ఈ విషయానికి సంబంధించిన ప్రశ్నలు సమాధానాలు సభ్యులకు అందచేయలేదని శ్రీ గోస్వామి అభ్యంతరం చెప్పారు.

సమాధానాలు సయారుచేసే సందర్భంలో కౌన్సిల్ ప్రయోజనం దృష్ట్యా కొన్ని మార్పులు చేయవలసివచ్చిందని అందువల్ల కొంత ఆలస్యం జరిగిందని కమిషనర్ శ్రీఅజిత్‌సింగ్ వివరించారు.

సామరస్యతా తీర్మానాన్ని ప్రతిపాదించాలని శ్రీ నరసింహారావు, ఉద్యుక్తుడైనప్పుడు,ఎజండాలోని రెండవ అంశాన్ని కౌన్సిల్ పరిశీలిస్తున్న సమయంలో ఎట్టి తీర్మానాన్ని ప్రవేశపెట్టకూడదని శ్రీ అహమ్మద్ హుసేన్ అభ్యంతరం చెప్పారు.

మేయర్ చిట్టచివరికి అభ్యంతరాన్ని త్రోసివేసి తీర్మానం ప్రతిపాదించడానికి అనుమతించారు. ఆనరల్ తిమ్మయ్య మరణానికి సంతాప తీర్మానాన్ని ఆమోదించిన తరువాత శ్రీ దేవేంద్రపురి గోస్వామి అధ్యక్షుని అనుమతితో జాకూర్ మనోహర్ సింగ్ మృతికి మరొక సానుభూతి తీర్మానం ప్రతిపాదించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. వీరాస్వామి సూచనపైసమావేశం వాయిదాపడింది. ఎజండాలోని విషయాలేవీ పరిశీలించలేదు.

ఆస్తిపన్ను హెచ్చింపు పట్ల నగరంలో గృహ యజమానుల ఆందోళన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28

ఆస్తిపన్ను హెచ్చింపుపట్ల జంటనగరాలలో గృహ యజమానులు ఆందోళన చెందుతున్నారు. పన్ను హెచ్చింపు అహేతుకం కాదని హైదరాబాద్ సికింద్రాబాదు ఆంధ్రప్రదేశ్ గృహస్థ యజమానుల సంఘం విమర్శించింది

అభివృద్ధి చెందిన ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలు అనే విచక్షణ చూపకుండా అదనపు పౌరకార్యాలు కల్పించకుండా మునిసిపల్ కార్పొరేషన్ ఆస్తి పన్ను హెచ్చించినదని గృహ యజమానుల అభిప్రాయం. తిరిగి పన్ను హెచ్చించే ఉద్దేశంతో, ఆస్తి నిలువను గురించి కార్పొరేషన్ మరలా మదింపు వేస్తున్నట్టుతెలుస్తున్నది.ప్రస్తుతంఉన్న పరిస్థితిని పరిశీలించే నిమిత్తం ఈ సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

రుచి యెరిగిన వారు దీని నుపయోగిస్తారు



డెయిరీలోని తాజాతనం స్వచ్ఛమైనమీగడ.. 5 గంటల్లోనే కడవలోంచి ప్యాకెట్‌లోకి తయారు!

CAS/KMR-41 TEL

ఈమె ఎవరో తెలుసా?

హైదరాబాద్ వాస్తవ్యురాలు ఫిల్మ్‌డమ్ శ్రీ హేమంత్‌కుమార్ తమ కొత్త చిత్రంకోసం ఎన్నుకున్న కొత్త తార

గీతాంజలి వారి:-

ఫరార్

ఇతర నటీనటులు: అనిల్ చటర్జీ, బలరాజ్ సాహని, రాజా, హెలెన్ మొదలగువారు.

దర్శకత్వం: పినాకి ముఖర్జీ

నిర్మాత, సంగీతం: హేమంత్‌కుమార్

శుక్రవారం డిశంబరు 31న విడుదల!

ప్యాలెస్-హైదరాబాద్ మనోహర్-సికిందరాబాద్

ఆటల సమయాలు: 12-30, 3-30, 6-30, 9-30

Printed by K. R. Pattabhiram B.A.for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini DeviRoad, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

ఇస్....ఇపుడిపుడే ఈయన దగ్గు ఆగిపోయింది.... ఇపుడు హాయిగా నిద్రపోతున్నారు.

ఫార్ములా 44 దగ్గు నాశక మిక్చర్ శక్తివంతమైనది. తక్షణం పనిచేస్తుంది. దీని ప్రభావం గంటల తరబడి వుంటుంది. మీకు దగ్గు నుంచి విముక్తి కలుగుతుంది.

కేవలం ఒక గంట క్రితం, నేటి రాత్రి మళ్లీ దగ్గుతూ గడపాల్సి వుంటుందని, నిద్ర రాదనీ భయపడ్డారు. నేను ఈయనకు విక్స్ ఫార్ములా 44 కఫ్ మిక్చర్ ఇచ్చాను. ఈయన దగ్గు తక్షణం ఆగిపోయింది. ఇపుడు హాయిగా నిద్రపోతున్నారు.

ఫార్ములా 44 శక్తివంతమైనది. దగ్గును శీఘ్రంగా అణచేస్తుంది. మీరు హాయిగా నిద్రపోతారు.

ఫార్ములా 44 ప్రభావకారి, దగ్గు ఎక్కడ ప్రారంభమౌతుందో అక్కడనే-దగ్గు నియంత్రణ కేంద్రంలో-ఇది పనిచేస్తుంది.

ఫార్ములా 44 పూర్తి విశ్రాంతినిస్తుంది. దీనిమూలంగా గొంతు పుండు నయమౌతుంది, శ్వాస నాళాలు తెరచుకొంటాయి. రాత్రిలో అమర్చిన కవం సాఫు అయిపోతుంది. మీకు దగ్గునుంచి పూర్తి విశ్రాంతి కలుగుతుంది.

ఇంతమూలంగానే, డాక్టరుంచి దగ్గు నుంచి శీఘ్రంగా విశ్రాంతి పొందేటందుకు ఫార్ములా 44 ఉపయోగిస్తున్నారు. మీరు కూడా ఉపయోగించి చూడండి. దీని మొదటి డోసు తీసుకోగానే మీకు, విక్స్‌ఫార్ములా 44 శక్తివంతమైనదనీ, ఇది డోసునే పని చేస్తుందనీ మీకు తెలుస్తుంది.

శీఘ్ర, నిశ్చయ నివారణకు సరైన మోతాదులో దీనిని సేవించండి

వయస్సు.	మోతాదు.	
పెద్దవారికి 15 సంవత్సరాలు దానిపై వారికి	1-2 చెంచాలు	అవసరాన్ని అనుసరించి ప్రతి 3 గంటల తరువాత
పిల్లలకు 6 నుంచి 14 సంలు	½-1 చెంచా	అవసరాన్ని అనుసరించి ప్రతి 3 గంటలతరువాత
పిల్లలకు 6 సంవత్సరాల క్రింద	డాక్టరు సలహా ప్రకారం.	

విక్స్ ఫార్ములా 44

శక్తివంతమైన కఫ్ మిక్చర్